అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
బుధవారం 12 ఆగస్టు 2026 పేజీలు : 04

# కూటమి ప్రభుత్వంలో విద్యకు పెద్ద పీట

- అభివృద్ధిని చూసి ప్రతిపక్షాలు ఓర్వలేక పోతున్నాయి
- ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తున్నాం
- జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల ప్రారంభోత్సవంలో మంత్రి, ఎమ్మెల్యే





కార్యక్రమంలో మాట్లాడుతున్న మంత్రి సవితమ్మ, ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం, హాజరైన ప్రజలు

**గుంతకల్లు, ఆగస్టు 11 ప్రభాతవార్త**

కూటమి ప్రభుత్వంలో విద్యకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ, ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం పేర్కొన్నారు. మంగళవారం పట్టణంలోని మహాత్మ జ్యోతిబాపూలే ఆంధ్రప్రదేశ్ బీసీ బాలికల రెసిడెన్షియల్ పాఠశాల ప్రారంభోత్సవానికి మంత్రి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం ఏర్పాటు చేసిన బహిరంగసభలో వారు మాట్లాడుతూ 2014-19లో 6 కోట్లతో పాఠశాల మంజూరైందన్నారు. అయితే గత పాలకుల నిర్లక్ష్యం కారణంగా ప్రారంభానికి నోచుకోలేక పోయిందన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సహకారంతో 12 కోట్లతో పాఠశాలను ప్రారంభించామన్నారు. బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించాలన్న సంకల్పంతో అప్పటి ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 119 పాఠశాలలను ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. ఇప్పుడు అదే సంకల్పంతో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు 75 గురుకుల పాఠశాలలను మంజూరు చేయడం గర్వించదగ్గ విషయమన్నారు. ఆస్తులు సంపాదించుకోలేకపోయినా విద్యను సంపాదించుకోవాలని వారు సూచించారు. ప్రతి తల్లిదండ్రి విద్యార్థులను తప్పకుండా చదివించాలని కోరారు. విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యారంగంలో అనేక మార్పులు తెస్తున్నారని కొనియాడారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీను అమలు చేస్తున్నామని పేర్కొన్నారు. అయితే ప్రతిపక్షాలు అభివృద్ధిని చూసి ఓర్వలేకపోతున్నాయన్నారు. తొందరలోనే కొత్త పెన్షన్లు కూడా ఇవ్వనున్నట్లు వారు తెలిపారు. మంచినీళ్లు, సిసి రోడ్లు, ఆర్‌ఓ ప్లాంట్ ఏర్పాటు చేయాలని ప్రిన్సిపాల్ వసుంధర కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే సోదరుడు, మండల ఇన్‌చార్జ్ గుమ్మనూరు నారాయణస్వామి, కార్మిక వెల్ఫేర్ చైర్మన్ వెంకటశివుడుయాదవ్, టిడిపి కార్యనిర్వాహక రాష్ట్ర ఉపాధ్యక్షురాలు డాక్టర్ పత్తి హిమబిందు, తహశీల్దార్ రమాదేవి, మండల కన్వీనర్ రామన్నచౌదరి, నాయకులు గుమ్మనూరు వెంకటేష్, బండారు ఆనంద్, ఫజులు పాల్గొన్నారు.

# తుంగభద్ర హెచ్ఎల్‌సికి నవంబర్ 10వరకు నీటి సరఫరా

- 90 రోజుల పాటు 1200 క్యూసెక్కుల ప్రకారం నీటి విడుదలకు ఐసీసీ సభలో తీర్మానం
- టీబీ డ్యాం మునిరాబాద్‌లో శివరాజ్ తంగడగి అధ్యక్షతన జరిగిన 126వ ఐసీసీ సభ



మునిరాబాద్ లో జరిగిన ఐసీసీ సభలో ప్రసంగిస్తున్న మంత్రి శివరాజు తంగడిగి, మంత్రి బి .నాగేంద్ర తదితర ప్రజాప్రతినిధులు ఉన్నారు

**బళ్లారి, ఆగస్టు 11 ప్రభాతవార్త:**

మునిరాబాద్‌లోని ఖికాడాఖి హాల్‌లో మంగళవారం నాడు జరిగిన తుంగభద్ర ప్రాజెక్ట్ మరియు విజయనగర కాలువల 126వ సాగునీటి సలహా సంఘం సమావేశం(ఐసీసీ సభ)లో, ప్రస్తుతం తుంగభద్ర జలాశయంలో ఉన్న 82 టీఎంసీల నీటి లభ్యతను పరిగణనలోకి తీసుకుని, కాలువలకు 90 రోజుల పాటు మాత్రమే నీటిని విడుదల చేయాలని నిర్ణయించారు. హెచ్ ఎల్ సి కాలువకు నవంబర్ 10 వరకు 1200 క్యూసెక్కుల ప్రకారం 90 రోజులపాటు నీరు వదిలేందుకు సభలో తీర్మానించారు. ప్రస్తుతం జలాశయంలో 82 టిఎంసిల నీరు నిల్వ ఉంది. 120 రోజుల పాటు నీటిని విడుదల చేయడానికి జలాశయంలో 16 టిఎంసిల నీటి కొరత ఉంది. రాబోయే రోజుల్లో మరో 16 టిఎంసిల నీరు వస్తుందని అంచనా. అయితే, తాగునీటి అవసరాల కోసం 10 టిఎంసిల నీటిని జలాశయంలో నిల్వ ఉంచాల్సి ఉంటుందని అధికారులు సమావేశంలో తెలిపారు. రైతుల డిమాండ్ మేరకు కాలువలకు నీటిని విడుదల చేయడం అత్యవసరమని మంత్రి బి. నాగేంద్ర మరియు ఎమ్మెల్యేలు జె.ఎన్. గణేష్, బి.ఎం. నాగరాజ్ సూచించారు.

కొప్పళ, రాయచూరు మరియు విజయనగర జిల్లాలకు చెందిన ఎమ్మెల్యేలు కూడా కాలువలకు తక్షణమే నీటిని విడుదల చేయాలని కోరారు. ఉదయం పూట రైతు నాయకులు కూడా కాలువలకు వెంటనే నీటిని విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అందరి సూచనల మేరకు, నీటి లభ్యతను బట్టి కాలువలకు కేవలం 90 రోజుల పాటు మాత్రమే నీటిని విడుదల చేయడం సముచితమని సమావేశంలో ఏకగ్రీవంగా నిర్ణయించారు.

**..సెప్టెంబర్ 11న మరో సమావేశం:.. అనంతరం విలేకరులతో మాట్లాడిన మంత్రి నాగేంద్ర**

కాలువలకు నీటి విడుదలపై ఉదయం రైతుల సలహాలు తీసుకున్నాము. అనంతరం ఈ ప్రాంత ప్రజాప్రతినిధులందరితో సమావేశం నిర్వహించి వారి అభిప్రాయాలను తెలుసుకున్నాము. అందరి సలహాలు తీసుకున్న తర్వాత, కాలువలకు 90 రోజుల పాటు మాత్రమే నీటిని విడుదల చేయాలని నిర్ణయించాము. జలాశయంలో ప్రస్తుతం ఉన్న నీటి లభ్యత ఆధారంగా, రైతులకు ఇప్పుడు 90 రోజుల పాటు మాత్రమే నీటిని అందించగలమని మంత్రి తెలిపారు. రాబోయే రోజుల్లో వర్షపాతం ఆధారంగా నీటివిడుదలలకు సంబంధించి నిర్ణయం తీసుకుంటాము. ఈ అంశంపై చర్చించేందుకు వచ్చే నెల సెప్టెంబరు 11న మరోసారి సమావేశం నిర్వహిస్తాం. ఈ సమావేశంలో మంత్రి బి నాగేంద్ర, కాడా అధ్యక్షుడు హసనసాబ నబీసాబ దోతిహాల్, జిల్లా స్థాయి హామీ పథకాల అమలు అథారిటీ చైర్మన్ రెడ్డి శ్రీనివాస్, జిల్లా కమిషనర్లు డాక్టర్ సురేష్ ఇట్నాల్, కవిత, జిల్లా పోలీసు సూపరింటెండెంట్లు డాక్టర్ రామ్ ఎల్ అరసిద్ధి, జాహ్నవి, కర్నాటక ఇరిగేషన్ కార్పొరేషన్ లిమిటెడ్ ఇంజనీర్, టీబీ గిరాడ సిబిల్ ఇంజనీర్ మనోజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఎస్ బి మల్లిగవాడ, యరమరస్ తుంగభద్ర కెనాల్ నిర్మాణ సర్కిల్ సూపరింటెండెంట్ ఇంజనీర్ సత్య నారాయణ శెట్టి తదితరులు పాల్గొన్నారు.

## హెచ్.ఎల్.సి ద్వారా వస్తున్న నీటిని త్రాగునీటి అవసరాలకు మాత్రమే వాడుకోవాలి

**అక్రమంగా నీటిని వాడుకుంటే కఠిన చర్యలు: జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్**



**అనంతపురం కలెక్టరేట్ ఆగస్టు 11 ప్రభాతవార్త**

హెచ్.ఎల్.సి కాలువ ద్వారా వస్తున్న నీటిలో త్రాగునీటి అత్యధిక ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని, నీటిని త్రాగునీటి అవసరాలకు మాత్రమే వాడుకోవాలని జిల్లా కలెక్టర్ ఓ.ఆనంద్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. హెచ్.ఎల్.సి కాలువ ద్వారా ప్రవహిస్తున్న నీటిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతర అవసరాలకు వినియోగించడానికి వీల్లేదని, కేవలం త్రాగునీటి అవసరాల కోసమే ఈ నీటిని తరలిస్తున్నామని స్పష్టం చేశారు. రైతులు ఈ అంశాన్ని గమనించి సహకరించాలని కోరారు. కాలువ వెంట అక్రమంగా నీటిని తోడుకోవడం, బోర్ల ద్వారా లేదా పైప్‌లైన్ల ద్వారా నీటిని మళ్లించడం వంటి చర్యలకు పాల్పడితే చట్టపరంగా చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

# రాయదుర్గంకు మహర్దశ

**ప్రజా ప్రతినిధులకు కేంద్ర రైల్వే శాఖ సహాయ మంత్రి సోమన్న హామీ**



రైల్వే సహాయం మంత్రికి వినతి పత్రం ఇస్తున్న ఎంపీ ఎమ్మెల్యే

రాయదుర్గం ఆగస్టు 11 ప్రభాతవార్త

రాయదుర్గం పట్టణంలోని కనేకల్లు రహదారిపై గత ఏడేళ్లుగా అర్థాంతరంగా నిలిచిపోయిన రైల్వే వంతెన నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కేంద్ర రైల్వే శాఖ సహాయ మంత్రి సోమన్నను జిల్లా ప్రజాప్రతినిధులు కోరారు. ఢిల్లీలోని రైల్ భవన్‌లో మంగళవారం మంత్రి కార్యాలయంలో ప్రభుత్వ విప్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు, అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ, హిందూపురం ఎంపీ బికె.పార్థసారధి కేంద్ర మంత్రిని కలిసి వినతిపత్రం సమర్పించారు. రాయదుర్గం పట్టణ పరిధిలోని కనేకల్లు అనంతపురం ప్రధాన రహదారులపై చేపట్టిన రైల్వే వంతెన నిర్మాణ పనులు గత ఏడేళ్లుగా నిలిచిపోయిన విషయాన్ని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. తాను మంత్రిగా ఉన్న సమయంలో రాయదుర్గం నుండి అనంతపురం, కనేకల్లు రెండు రైల్వే వంతెనల నిర్మాణ పనులను ప్రారంభించినట్లు ప్రభుత్వ విప్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు గుర్తు చేశారు. అనంతరం వివిధ కారణాలతో పనులు నిలిచిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వివరించారు. అనంతపురం రహదారిపై నిర్మాణంలో ఉన్న రైల్వే వంతెన పనులను పూర్తి చేసేందుకు జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ అంగీకరించి రూ.46 కోట్లు మంజూరు చేసిందని ప్రజాప్రతినిధులు తెలిపారు. అయితే కనేకల్లు రోడ్డులోని రైల్వే వంతెన నిర్మాణాన్ని రైల్వే శాఖ ఆధ్వర్యంలోనే పూర్తి చేయాల్సి ఉందని వివరించారు. ముఖ్యంగా బళ్లారి చిక్‌జాజూరు రైల్వే మార్గం డబ్లింగ్ పనులకు కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపిన నేపథ్యంలో కనేకల్లు రహదారిపై ఉన్న రైల్వే వంతెన నిర్మాణానికి మరింత ప్రాధాన్యత ఏర్పడిందని వారు పేర్కొన్నారు. డబ్లింగ్ పనులు పూర్తయిన తర్వాత రాయదుర్గం-తుమకూరు రైల్వే మార్గంలో రైళ్ల రాకపోకలు, రద్దీ మరింత పెరిగే అవకాశం ఉన్నందున ఈ వంతెన నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేయాల్సిన అవసరం ఉందని మంత్రికి వివరించారు. ప్రజాప్రతినిధుల విజ్ఞప్తిపై కేంద్ర రైల్వే శాఖ సహాయ మంత్రి సోమన్న సానుకూలంగా స్పందించారు. వెంటనే రైల్వే బోర్డు సభ్యులతో పాటు నిర్మాణ పనులను పర్యవేక్షిస్తున్న అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ వంతెన నిర్మాణాన్ని ప్రాధాన్యత కలిగిన ప్రాజెక్టుల జాబితాలో చేర్చి, పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. కేంద్ర మంత్రి సానుకూల స్పందనతో ఏడేళ్లుగా నిలిచిపోయిన కనేకల్లు రైల్వే వంతెన నిర్మాణ పనులకు త్వరలో కదలిక వచ్చే అవకాశం ఉందని ప్రజాప్రతినిధులు ఆశాభావం వ్యక్తం చేశారు. వంతెన పూర్తయితే రాయదుర్గం పట్టణ ప్రజల రాకపోకలకు మెరుగైన సౌకర్యం కలగడంతో పాటు, భవిష్యత్‌లో పెరగనున్న రైల్వే రద్దీకి అనుగుణంగా రహదారి రవాణాకు కూడా ఎంతో ప్రయోజనం చేకూరనుంది. కల్లూరు వద్ద వున్న రైల్వే అండర్ బ్రిడ్జి లో నిత్యం నీళ్లు నిలిచి ఉంటాయి దీనివల్ల రెండువైపులా రాకపోకలకు ఇబ్బందులు పడుతున్నారు, వెంటనే చర్యలు చేపట్టాలని అనంతపురం ఎంపీ మంత్రిని కోరారు.

# ఆర్టీఏ కార్యాలయాలు వెలవెల...!

- 83 సేవల్లో 79 ఆన్‌లైన్ బాట - ఉన్న నాలుగు సేవలలో ఫిట్ నెస్ ప్రైవేట్ కు అప్పగింత
- మిగిలింది డ్రైవింగ్ లైసెన్స్, ఎల్ ఎల్ ఆర్, డెత్ సేవలు - అందులో కూడా డ్రైవింగ్ లైసెన్స్, ఎల్ ఎల్ ఆర్ ప్రైవేట్‌కు
- మిగిలింది డెత్ సేవలు ఒక్కటే- ఉద్యోగుల్లో కూడా మానసిక ఆందోళన




**అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 11 ప్రభాతవార్త**

ఒకప్పుడు వాహనదారులతో కిటకిటలాడిన రవాణా కార్యాలయాలు (ఆర్టీఏ) ఇప్పుడు వెలవెలబోతున్నాయి. రవాణా శాఖ పరిధిలోని సేవలను ప్రభుత్వం దశలవారీగా ఆన్‌లైన్‌లోకి తీసుకురావడంతో కార్యాలయాలకు వాహనదారుల రాక గణనీయంగా తగ్గిపోయింది.

అనంతపురం జిల్లాలో ఉప రవాణా శాఖ కమిషనర్ కార్యాలయం ఉంది. కళ్యాణదుర్గం లో ఆర్టీవో కార్యాలయం, రాయదుర్గం, తాడిపత్రి లో మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ కార్యాలయాలు ఉన్నాయి. గతంలో ఆర్టీఏ కార్యాలయాల్లో నేరుగా అందించే సుమారు 83 రకాల సేవలు అందించేవారు. అప్పుడు కార్యాలయాల్లో అందే సేవలు కోసము వాహనదారులు నేరుగా వెళితే పనులు జరుగుఅని కార్యాలయం బయట ఉన్న మధ్యవర్తలు (బ్రోకర్) ప్రచారం చేస్తుండేవారు. మధ్యవర్తులు ద్వారా వెళితే కచ్చితంగా పనులు జరుగుతాయని చెప్పి వాహనదారులను తమ వైపు తిప్పుకొని అధికారుల పేర్లు చెప్పి ప్రభుత్వ చలానాల >>4

రైతాంగానికి బాసటగా నిలవడానికి చేయాల్సిన

# ప్రతి ప్రయత్నాన్ని కూడా చేస్తాం



ఎల్‌నినో ప్రభావం గురించి మంత్రికి వివరిస్తున్న ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ వర్సిటీ వీసీ పాలడుగు సత్యనారాయణ, వ్యవసాయ శాస్త్రవేత్తల బృందం

- ఎల్‌నినో పరిస్థితులపై ప్రభుత్వానికి నివేదిక అందగానే యుద్ధ ప్రాతిపదికన చర్యలు
- దేశవ్యాప్తంగా ఈసారి సూపర్ ఎల్‌నినో ప్రభావం తీవ్రంగా ఉంది
- తీవ్ర వర్షాభావ జిల్లాల్లో ప్రత్యామ్నాయ పంటలకు ప్రణాళిక చేయాలని ఆదేశించాం
- క్షేత్రస్థాయిలో సమస్యలపై ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ వర్సిటీని సమగ్ర నివేదిక కోరాం
- రాష్ట్ర ఆర్థిక ప్రణాళిక, వాణిజ్య పన్నులు మరియు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్
- సూపర్ ఎల్‌నినో పరిస్థితులపై క్షేత్రస్థాయిలో ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ వర్సిటీ వీసీ పాలడుగు సత్యనారాయణ, వ్యవసాయ శాస్త్రవేత్తల బృందం పర్యటన
- సూపర్ ఎల్‌నినో పరిస్థితులను మంత్రి పయ్యావుల కేశవ్‌కు వివరించిన వీసీ సత్యనారాయణ

**అనంతపురం, ఆగస్టు 11 ప్రభాతవార్త బ్యూరో**

రైతాంగానికి బాసటగా నిలవడానికి చేయాల్సిన ప్రతి ప్రయత్నాన్ని కూడా ప్రభుత్వం నుంచి చేస్తామని రాష్ట్ర ఆర్థిక ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ పేర్కొన్నారు. సూపర్ ఎల్‌నినో పరిస్థితులపై ప్రభుత్వానికి నివేదిక అందగానే యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకుంటామన్నారు. మంగళవారం అనంతపురం జిల్లాలో సూపర్ ఎల్‌నినో పరిస్థితులపై క్షేత్రస్థాయిలో ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ వర్సిటీ వీసీ పాలడుగు సత్యనారాయణ, వ్యవసాయ శాస్త్రవేత్తల బృందం పర్యటించగా, రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రివర్యుల క్యాంపు కార్యాలయంలో మంత్రి పయ్యావుల కేశవ్‌ను కలిసి రాష్ట్రంలో సూపర్ ఎల్‌నినో పరిస్థితులను ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ వర్సిటీ వీసీ వివరించారు. ఈ సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు రాష్ట్రంలో ఉన్నటువంటి ప్రతి జిల్లాను కూడా తిరగడానికి అగ్రికల్చర్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ వచ్చారన్నారు. జిల్లాల్లో ప్రతి ఆర్ఎస్‌కే పరిధిలోను, క్షేత్రస్థాయిలో ఉన్నటువంటి ప్రతి పల్లెలోనూ కూడా ఎన్జీరంగా వ్యవసాయ వర్సిటీ వీసీ పాలడుగు సత్యనారాయణ, వ్యవసాయ శాస్త్రవేత్తల బృందం వారం రోజులుగా పర్యటనలు చేయడం జరిగిందన్నారు. ఇవాళ ఫైనల్‌గా వైస్ ఛాన్సలర్ వచ్చారని, సూపర్ ఎల్‌నినో పరిస్థితులను వివరించారన్నారు. సూపర్ ఎల్‌నినో ప్రభావంపై వ్యవసాయ శాస్త్రవేత్తల బృందాలతో క్షేత్రస్థాయి పరిశీలన చేయిస్తున్నట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా సూపర్ ఎల్నినో ప్రభావం తీవ్రంగా ఉందన్నారు. రాష్ట్రంలో క్షేత్రస్థాయిలో ఏ మేరకు ఇబ్బందులు కలిగిస్తుందో పరిశీలనకు వ్యవసాయ శాస్త్రవేత్తలతో ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశామన్నారు. అనేక జిల్లాల్లో తీవ్ర వర్షాభావ పరిస్థితులు ఉన్నాయని మంత్రి తెలిపారు. జిల్లా మీద ఒక సమగ్రమైనటువంటి నివేదికను రూపొందించుకుని ప్రత్యామ్నాయ పంటలు వేయాలా? ప్రత్యామ్నాయ ప్రణాళికలు ఏం చేయాలి? అనేటటువంటి ఆలోచనలు చేసుకునేటటువంటి ప్రయత్నం చేయడం జరుగుతోందన్నారు. రైతాంగానికి బాసటగా నిలవడానికి ఈ ప్రభుత్వం చేయాల్సినటువంటి ప్రతి ప్రయత్నాన్ని కూడా చేస్తుందన్నారు. దేశవ్యాప్తంగా ఈసారి సూపర్ ఎల్‌నినో ప్రభావం తీవ్రంగా ఉందని, తీవ్ర వర్షాభావ జిల్లాల్లో ప్రత్యామ్నాయ పంటలకు ప్రణాళిక చేయాలని ఆదేశించామన్నారు. క్షేత్రస్థాయిలో సమస్యలపై ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ వర్సిటీని సమగ్ర నివేదిక కోరామన్నారు. ఎల్‌నినో పరిస్థితులపై ప్రభుత్వానికి నివేదిక అందగానే యుద్ధప్రాతిపదికన చర్యలు తీసుకుంటామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారు ఎల్‌నినో పరిస్థితి దృష్ట్యా రైతు సేవ కేంద్రాల పరిధిలో రైతన్న మీకోసం యాక్షన్ కమిటీ ప్రతి సర్వే నంబర్‌ను పరిశీలించి జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి సాలు రెడ్డి, వ్యవసాయ శాస్త్రవేత్తల బృందం పాల్గొన్నారు.

## ప్రతికూల కథనాలపై వాస్తవ నివేదికతో సమగ్ర వివరణ ఇవ్వాలి

**శ్రీ సత్యసాయి జిల్లా, ఆగస్టు 11, ప్రభాతవార్త ప్రతినిధి**



వీడియో కాన్ఫరెన్స్ లో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్

పత్రికలు, సోషల్ మీడియాలో వచ్చే ప్రతికూల కథనాలపై అధికారులు తక్షణమే స్పందించి, క్షేత్రస్థాయి వాస్తవ నివేదికలతో సమగ్ర వివరణ ఇవ్వాలనీ శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం జిల్లాలో శరవేగంగా సాగుతున్న పలు ప్రభుత్వ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల పురోగతిపై జిల్లా కలెక్టర్ సంబంధిత జిల్లా, మండల స్థాయి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వివిధ కీలక అంశాలపై అధికారులకు దిశానిర్దేశం చేస్తూ, నిర్దేశించిన లక్ష్యాలను నిర్ణీత సమయంలోగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా పశువులకు తాగునీరు, పశుగ్రాసం కొరత రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి.ఆగస్టు 15న జరగనున్న 80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని అన్ని శాఖల అధికారులు సమన్వయంతో ఏర్పాట్లను పూర్తి చేయాలన్నారు.ప్రతీ గ్రామానికి సురక్షిత తాగునీరు అందించడంతో పాటు, వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలన్నారు. అనుమతులు లేని అనధికార లేఅవుట్లపై కఠిన చర్యలు తీసుకోవాలని, ప్రజలు మోసపోకుండా అవగాహన కల్పించాలని సూచించారు. సౌర విద్యుత్ వినియోగాన్ని ప్రోత్సహించడానికి పీఎం సూర్య ఘర్ పథక నమోదును వేగవంతం చేయాలన్నారు. లబ్ధిదారుల ఇళ్ల నిర్మాణ పనులను ముమ్మరం చేసి, వేగవంతంగా పూర్తయ్యేలా ప్రత్యేక దృష్టి సారించాలి. నీటి సంరక్షణ, భూగర్భ జలాల పెంపు లక్ష్యంగా చేపట్టిన జలధార, జలహారతి పనులను, విలేజ్ బిల్డింగ్ ప్రణాళికలను వేగవంతం చేయాలి. జిల్లాలో పూర్తి అక్షరాస్యత సాధన దిశగా ఖిఅక్షర ఆంధ్రఖి కార్యక్రమాన్ని క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలన్నారు. గ్రామ/వార్డు సచివాలయాల సేవలను ప్రజలకు మరింత సులభంగా, పారదర్శకంగా అందించాలన్నారు. ప్రభుత్వ ఉద్యోగులంతా తమ నైపుణ్యాభివృద్ధికి నిర్దేశించిన ఐ -జి ఓ టి కర్మయోగిఖి డిజిటల్ లెర్నింగ్ కోర్సులను నిర్బంధంగా పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కారంలోనూ, ప్రభుత్వ ప్రాధాన్యతా పనుల అమలులోనూ అధికారులు నిర్లక్ష్యం వహించకుండా, బాధ్యతాయుతంగా పనిచేసి సత్ఫలితాలు అందించాలని కలెక్టర్ ఆదేశించారు.

## నేడు ఏ.ఐ.ఎస్.ఎఫ్ 90 వసంతాల ఉద్యమ వేడుకలు

- ముస్తాబైన అనంతపురం ఆర్ట్స్ కాలేజీ డ్రామా హాల్ - ఏర్పాట్లలో ఏఐఎస్ఎఫ్ నాయకులు, కార్యకర్తలు



సదస్సు జరగబోయే అనంతపురం ఆర్ట్స్ కాలేజీ డ్రామా హాల్




ఏర్పాట్లలో ఏఐఎస్ఎఫ్ జిల్లా నాయకులు

**అనంతపురం, ఆగస్టు 11, (ప్రభాతవార్త బ్యూరో)**

అఖిల భారత విద్యార్థి సమాఖ్య ( ఏఐఎస్ఎఫ్) 90 వసంతాల ఉద్యమ వేడుకలను బుధవారం ఎంతో చరిత్ర ఉన్న అనంతపురం ఆర్ట్స్ కాలేజీ ప్రాంగణంలోని డ్రామా హాల్ లో నిర్వహిస్తోంది. గత ఉద్యమ పోరాటాలను ఒక్కసారి సమీక్షించుకుని విద్యార్థి , సామాజిక సమస్యలపై సమరసిర పోరాటాల నిర్వహించేందుకు అనంతపురం ఏ ఐ ఎస్ఎఫ్ జిల్లా శాఖ సన్నద్ధమవుతుంది. ఈ వేడుకల్లో భాగంగా భారత ప్రజాస్వామ్యం విద్యార్థుల పాత్ర అనే అంశంపై సెమినార్ కూడా నిర్వహిస్తోంది. ఈ వేడుకలు విజయవంతం చేసేందుకు ప్రస్తుత ఏఐఎస్ఎఫ్ నాయకులు, మాజీ ఏఐఎస్ఎఫ్ నాయకులు సన్నాహాలు చేస్తున్నారు.బ్రిటీష్ సామ్రాజ్య దాస్య శృంఖలాల నుండి భారత దేశ విముక్తి కోసం జరిగిన జాతీయ ఉద్యమ క్రమంలోనే ఏఐఎస్ఎఫ్ పురుడు పోసుకుంది. దేశనలుమూలలో జరుగుతున్న విద్యార్థి ఉద్యమాన్ని సంఘటితం చేసి 1936 ఆగస్టు 12న లక్నో నగరంలో అఖిల భారత విద్యార్థి సమాఖ్య (తి.ళీనీ) ఉద్యమ ప్రస్థానం ప్రారంభించింది. నాడు సంపూర్ణ స్వాతంత్రం కోసం పోరాటం సాగించిన ఏకైక విద్యార్థి సంఘం మన ఏ ఐ ఎస్ ఎఫ్. నాటి నుండి నేటి వరకు దేశంలో విభిన్న జాతులు.. మతాలు.. ప్రాంతాల మధ్య శాంతి.. అభివృద్ధి, అభ్యున్నతి... మరియు శాస్త్రీయ సమ సమాజ స్థాపనే లక్ష్యంగా లక్ష్యంగా పోరాటం కొనసాగిస్తున్నది.ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఏఐఎస్ఎఫ్ ఉద్యమానికి సమున్నతమైన స్థానం ఉన్నది. నగరం లోని ఆర్ట్స్ కాలేజీ కేంద్రంగా బ్రిటీష్ వలసవాద సామ్రాజ్యానికి వ్యతిరేకంగా భారతదేశ స్వాతంత్యం కోసం ప్రాణాలకు తెగించి ఏఐఎస్ఎఫ్ ఉద్యమించింది. స్వాతంత్యం వచ్చిన తర్వాత జిల్లాలో ప్రాథమిక స్థాయి నుండి యూనివర్సిటీ విద్య వరకు ప్రభుత్వ పాఠశాలలు, సాంఘిక సంక్షేమ హాస్టళ్లు, కళాశాలల ఏర్పాటుకోసం, జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు కోసం మరియు 1967లో ఎస్ వి యూనివర్సిటీ పీజీ సెంటర్ ఏర్పాటు కోసం, ఆ తరువాత శ్రీ కృష్ణదేవరాయ విశ్వవిద్యాలయం స్థాపన కోసం పెద్ద ఎత్తున విద్యార్థులను సమీకరించి ఉద్యమాలు నిర్వహించి, ఈ సంస్థలను సాధించిన ఘనత ఏ ఐ ఎస్ ఎఫ్ కే దక్కింది అని విద్యార్థి సంఘం నేతలు చెబుతున్నారు.అనంతపురంలో మెడికల్ కాలేజీ ఏర్పాటు కోసం పెద్ద ఎత్తున పోరాటం చేసి, 2000లో మెడికల్ కాలేజీ సాధించడం జరిగింది.జిల్లాలో కరువు కటకాలను అధిగమించడం కోసం అంబలి కేంద్రాలను ఏర్పాటు చేసి పేద ప్రజల ఆకలి తీర్చింది. సమాజంలో రౌడీయిజానికి, ఫ్యాక్షనిజానికి వ్యతిరేకంగా పోరాటం చేసింది. ఆర్ట్స్ కాలేజీలో మహిళా విద్యార్థులను వేధిస్తున్న మతోన్మాద మూకలకు వ్యతిరేకంగా పోరాడి కామ్రేడ్ శ్రీనివాస చౌదరి ప్రాణ త్యాగం చేశాడు.నేడు దేశంలో మతోన్మాదం పెచ్చరిల్లుతున్నది. విద్యా కార్పొరేటీకరణ, ప్రభుత్వ సంస్థలను నిర్వీర్యం చేయడం, పాఠ్య పుస్తకాల సిలబస్ లో చరిత్ర వక్రీకరణ, అశాస్త్రీయ అంశాలు చొప్పించడం జరుగుతున్నది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యా, వైద్య రంగాలను పూర్తిగా ప్రైవేట్ వ్యక్తుల చేతికి అప్పగిస్తున్నాయి.అధికార బీజేపీ, సమాజంలో మత విద్వేషాలు రెచ్చగొట్టి సమాజాన్ని కలుషితం చేస్తున్నది. రాజ్యాంగ వ్యవస్థలను నిర్వీర్యం చేసి, ప్రజాస్వామ్య విలువలను కాలరాస్తున్నది. దేశాన్ని నిశ్శబ్దంగా ఫాసిజం ఆవరిస్తున్నది.గర్వించదగ్గ, అజరామరమైన సుదీర్ఘ ఉద్యమ చరిత్ర కలిగిన మన ఏఐఎస్ఎఫ్ ఈ ఆగస్టు12వ తేదీన తన 90వ ఆవిర్భావ దినోత్సవాన్ని జరుపుకుంటున్నది. ఈ సందర్భంగా "భారత ప్రజాస్వామ్యం విద్యార్థుల పాత్ర" అనే అంశంపై సెమినార్ ను అనంతపురం ఆర్ట్స్ కాలేజీలో ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్నామని ఏ ఐ ఎస్ ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు నరసింహ, సహాయ కార్యదర్శి వెంకట్ నాయక్, నగర అధ్యక్ష కార్యదర్శులు మంజునాథ్, ఉమ మహేష్ వంశీ మీడియా కు తెలియ జేశారు .

## నివాళులర్పించి సంతాపం తెలిపిన వాల్మీకి సంఘం సభ్యులు



రుద్రప్ప (50) కు నివాళులర్పించిన వాల్మీకి సంఘం సభ్యులు

**డి.హిరెహాళ్ ఆగస్టు 11 ప్రభాతవార్త**

రాయదుర్గం నియోజకవర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు నాయకుల బండి క్రిష్టప్ప ఆదేశం మేరకు ఉపాధ్యక్షులు మలకన్న, కోశాధికారి బండి చంద్రశేఖర్, వాల్మీకి యూత్ బండి హరీష్ కుమార్ మృతుడు రైతు బోయ రుద్రప్ప(50) భౌతికకాయానికి పూలమాలవేసి నివాళులర్పించి సంతాపం తెలిపారు. రాయదుర్గం పట్టణం భం భం స్వామి ఏరియా ఇందిరమ్మ కాలనీకి చెందిన మృతుడు సోమవారం రాత్రి గుండెపోటుతో ఆకస్మికంగ మరణించిన్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. మృతుడి మరణ వార్త సమాచారం అందుకున్న వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు బండి సూచనల మేరకు ఆ సేవా సమితి తరపున మంగళవారం ఉపాధ్యక్షులు, కోశాధికారి ఇతర సభ్యులు మృతుడి దహన సంస్కారాల కోసం ఆయన సతీమణి, ఇతర కుటుంబ సభ్యులకు రూ. 30,100/- ఆర్థిక సహాయం అందజేశారు. వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు బండి సూచనల మేరకు ఉపాధ్యక్షుడు, కోశాధికారితోపాటు ఉప కోశాధికారి పై తోట రఘు, పై తోట ముత్తయ్య సభ్యులు, మిత్రులతో కలిసి మృతుడి స్వగృహం కు చేరుకొని నివాళులర్పించి తమ ప్రగాఢ సంతాపం వెలిబుచ్చారు. రైతు ఆకస్మిక మరణం తమకెంతో బాధ కలిగిస్తోందని ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ఆ భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు వారు తెలిపారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను కలుసుకొని పరామర్శించి ధైర్యం చెప్పారు. వారి వెంట ఈ కార్యక్రమంలో ఆ సేవా సమితి మీడియా సలహాదారులు తలారి మల్లయ్య, బోయపాటి ప్రకాష తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో హోంగార్డు వెంకటేష్ మృతి

**కంబదూరు, ఆగస్టు 11, ప్రభాతవార్త**



హోంగార్డ్ వెంకటేష్

కంబదూరు పోలీస్ స్టేషన్‌లో హోంగార్డుగా విధులు నిర్వహిస్తున్న వెంకటేష్ (48) అనారోగ్యంతో మృతి చెందారు. గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన బళ్లారి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ సోమవారం రాత్రి మృతి చెందారు. వెంకటేష్ స్వగ్రామం రాళ్లనంతపురం. వెంకటేష్ మృతి వార్త తెలుసుకున్న కంబదూరు పోలీస్ స్టేషన్ సిబ్బంది తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మంగళవారం డీఎస్పీ రవి



ఆర్థిక సాయం అందజేస్తున్న డి ఎస్పీ రవిబాబు పోలీస్ సిబ్బంది

బాబు, రూరల్ సీఐ నీలకంఠేశ్వర్, స్థానిక ఎస్సై లోకేష్, హోమ్ గార్డు జిల్లా అధికారి జాఫర్, ఆయన భౌతిక కాయానికి నివాళులర్పించి, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా వారికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ మనోధైర్యం కల్పిం చారు. కళ్యాణదుర్గం డివిజన్ పోలీస్ శాఖ తరపున రూ.15 వేలు, జిల్లా ఎస్పీ జగదీశ్ తరపున ప్రభుత్వం ద్వారా రూ.10 వేలు మొత్తం రూ.25 వేల ఆర్థిక సహాయాన్ని చెక్ రూపంలో మంగళవారం కుటుంబ సభ్యులకు అందజేశారు. అలాగే తోటి హోంగార్డులు రూ.10 వేలు, రిటైర్డ్ ఎస్సై రాజేంద్ర నాయక్ రూ.5 వేల ఆర్థిక సహాయాన్ని హోంగార్డు వెంకటేష్ కుటుంబాని కి అందించారు. వెంకటేష్ మృతితో కుటుంబ సభ్యులు, బంధువులు, సహ చరులు కన్నీరుమున్నీరుగా విలపించారు. ఆయనకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. తమ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని వారు కోరారు. వెంక టేష్ అంత్యక్రియలను ఆయన స్వగ్రామమైన రాళ్లనంతపురంలో నిర్వహించారు.

## జ్ఞాన జ్యోతి 120 రోజుల శిక్షణా కార్యక్రమం



శిక్షణ ఇస్తున్న ఎంఈఓ

**బ్రహ్మసముద్రం ఆగస్టు 11 ప్రభాతవార్త**

కళ్యాణదుర్గం ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలో బ్రహ్మసముద్రం మండలం లోని అంగన్వాడి 57మంది అంగన్వాడీ కార్యకర్తలకు సిడిపిఓ వారి ఆధ్వర్యంలో, ఐసిడిఎస్, విద్యాశాఖ ఆధ్వర్యంలో జ్ఞాన జ్యోతి 120 రోజుల శిక్షణా కార్యక్రమం లో భాగంగా 6రోజుల ట్రైనింగ్ ఇవ్వడం జరుగుతుంది ఎంఈఓ 2 కృష్ణ నాయక్ అధ్యక్షతన శ్రీబీబీ హైస్కూల్నందు న వచేతన03 సంవత్సరాల పిల్లలకు సంబంధించి తల్లిదండ్రులు ఏ విధంగాసంరక్షణ ప్రేరణ కల్పించాలి ఆదర్శల 3నుండి 6సంవత్సరాల పిల్లలకు అంగన్వాడీ కేంద్రంలో సమగ్రాభివృద్ధి, తల్లిదండ్రులు సామాజిక భాగస్వామ్యంమదర్స్ గ్రూప్స్, ఆర్ ఎల్ ఎం మెసేజెస్, సమ్మిళిత విద్య గురించి అంగన్వాడి కార్యకర్తలు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్స్ కాసింబీ, రామాంజనమ్మ, డి ఆర్ పి లు జగదీష్ కుమార్, రామాంజనేయులు, సోమశేఖర్ మండలమ్ లోని 57అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.




శిక్షణ కార్యక్రమానికి హాజరైన అంగన్వాడీ కార్యకర్తలు

## శిథిలావస్థలో నీటి ట్యాంక్, ఎప్పుడు కూలుతుందో...

అధికారుల నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనం

భయాందోళనలో పరిసర ప్రజలు.. ప్రమాదం జరిగితే బాధ్యత ఎవరిది



శిథిలావస్థలో ఉన్న నీటి ట్యాంకు

**శెట్టూరు ఆగస్టు11 ప్రభాతవార్త**

మండల కేంద్రంలో ఏళ్ల క్రితం నిర్మించిన నీటి ట్యాంక్ ప్రస్తుతం పూర్తిగా శిథిలావస్థకు చేరుకున్నా సంబంధిత అధికారులు పట్టించుకోకపోవడంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ట్యాంక్ నిర్మాణంలోని కాంక్రీట్ భాగాలు దెబ్బతినడం, పిల్లర్లు బలహీనంగా కనిపించడం, పైకప్పు ప్రాంతంలో పగుళ్లు ఏర్పడటం వంటి పరిస్థితులు ప్రమాదాన్ని సూచిస్తున్నాయి. ట్యాంక్ చుట్టూ నివాసాలు ఉండటంతో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు. ప్రమాదం జరిగే వరకు అధికారులు వేచి చూస్తారా.. అంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఏళ్ల తరబడి ఈ ట్యాంక్ పరిస్థితిని పరిశీలించి, అవసరమైన మరమ్మతులు చేపట్టాల్సి న అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. శిథిలావస్థలో ఉన్న నిర్మాణం కూలి ప్రాణనష్టం సంభవించిన తర్వాత స్పందించడం కాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. ప్రజల ప్రాణాలంటే ఇంత నిర్లక్ష్యమా... నీటి ట్యాంక్ బలహీనతపై సంబంధిత అధికారులు వెంటనే సాంకేతిక నిపుణులతో పరిశీలన చేయించి, ప్రమాదకరంగా ఉంటే ప్రజలకు దూరంగా భద్రతా చర్య లు చేపట్టాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. ఏదైనా ప్రమాదం జరిగితే అందుకు బాధ్యత ఎవరిది అనిచుట్టూ ఉన్న నివాసితులు ప్రశ్నిస్తున్నారు.

## తల్లి బిడ్డ ఎక్స్ ప్రెస్ ప్రారంభం

హిందూపురానికి ఐదు వాహనాలు



వాహనాలు ప్రారంభిస్తున్న దృశ్యం

**హిందూపురం ఆగస్టు 11 ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వం ఆధునాతన తల్లి బిడ్డ ఎక్స్ ప్రెస్ వాహనాలను ప్రజలకు అందుబాటులోకి తీసుకురాగా హిందూపురం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో మంగళవారం ఐదు వాహనాలను లాంఛనంగా ప్రారంభించారు. సాయంత్రం స్థానిక ప్రభుత్వాసుపత్రి ఆవరణలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే బాలకృష్ణ పిఏలు వీరయ్య, బాలాజీ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ సత్యసాయి జిల్లాకు తొలి విడతగా 7తల్లి బిడ్డ ఎక్స్ ప్రెస్ వాహనాలు కేటాయించగా అందులో 5 వాహనాలను హిందూపురానికి ఇవ్వడం విశేషమని హర్షం వ్యక్తం చేశారు. గర్భిణీలు, బాలింతలు, నవ జాత శిశువులను ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకురావడం, తిరిగి ఇంటికి చేర్చడం జరుగుతుందని దీనివల్ల గ్రామీణ ప్రాంతాలతో పాటు అన్ని చోట్ల పేదలు అందరికీ ఎంతో సౌలభ్యమవుతుందన్నారు. వాహనంలో ఎయిర్ బెలూన్లు జిపిఆర్ఎస్ అనుసంధానం మొదలగు ఆధుని




ఆధునిక వాహనాలు

క సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆస్పత్రి సూపర్డెంట్ డాక్టర్ ఆఫ్తాబ్ మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రిలో నెలకు సరాసరి 300 ప్రసవాలు జరిగినా కూడా పల్లెబిడ్డ ఎక్స్ప్రెస్ వాహనాల్లో వారిని తీసుకువెళ్లవచ్చని చెప్పారు. అత్యవసర వైద్య చికిత్సలో కావాలంటే అనంతపురానికి లేదా రాష్ట్ర సరిహద్దు బాగేపల్లి మొదలుకు ప్రాంతాలకు కూడా తల్లి బిడ్డలను ఉచితంగా తరలించవచ్చని అన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బాలకృష్ణకు ప్రత్యేక ధన్యవాదాలు చెప్పారు. అదే విధంగా ఆధునిక అంబులెన్స్లు కూడా ప్రభుత్వ ఆసుపత్రికి సమకూర్చాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ రమేష్, టిడిపి జిల్లా మాజీ అధ్యక్షులు అంజనప్ప, పట్టణ అధ్యక్షులు వెంకటేష్, నంబూరి సతీష్, యుగంధర్ చింటూ, తలుపుల భార్గవ్, అమీన్, ఫాజిల్ మొదలగువారు పాల్గొన్నారు.

## బస్సు సమయాపాలన పాటించాలని విద్యార్థుల నిరసన

: సమయపాలన పాటించని బస్సులతో విద్యార్థుల అవస్థల



బస్సుకు అడ్డంగా నిలబడి విద్యార్థుల ధర్నా



**కనేకల్, ఆగస్టు 11 ప్రభాతవార్త**

కనేకల్ మండలం పరిధిలోని నాగేపల్లి గ్రామానికి చెందిన పాఠశాల విద్యార్థినీ విద్యార్థులు ఆర్టీసీ బస్సు సౌకర్యం సక్రమంగా లేకపోవడంతో ఆందోళనకు దిగారు. నాగేపల్లి గేటు వద్ద ఆర్టీసీ బస్సును నిలిపివేసి కంపలో రాళ్లు అడ్డంగా పెట్టి బస్సుకు అడ్డంగా పనుకున్నారు. తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ.. ఆర్టీసీ బస్సులు నిర్ణీత సమయానికి రావడం లేదని, దీంతో ప్రతిరోజూ పాఠశాలకు వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా ఉదయం వేళ పాఠశాలకు వెళ్లే సమయంలో బస్సు సకాలంలో రాకపోవడంతో తరగతులకు ఆలస్యంగా హాజరు కావాల్సి వస్తోందని తెలిపారు. సాయంత్రం పాఠశాలలు ముగిసిన తర్వాత విద్యార్థులు తమ గ్రామాలకు తిరిగి వెళ్లేందుకు సరైన బస్సు సౌకర్యం లేదని విద్యార్థులు తెలిపారు. విద్యార్థులతో పాటు సాధారణ ప్రయాణికులు కూడా ఒకే బస్సులో ప్రయాణించాల్సి రావడంతో బస్సులో ఎక్కేందుకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని వాపోయారు. బస్సు సౌకర్యం సరిగ్గా లేకపోవడంతో కొన్నిసార్లు తప్పనిసరి పరిస్థితుల్లో ఆటోలను ఆశ్రయించి గ్రామాలకు చేరుకోవాల్సి వస్తోందని తెలిపారు. అయితే కొన్ని సందర్భాల్లో ఆటోలు కూడా అందుబాటులో లేకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని చెప్పారు. ప్రత్యేకించి విద్యార్థినులు పాఠశాల ముగిసిన తర్వాత సరైన రవాణా సౌకర్యం లేకపోవడంతో గ్రామాలకు చేరుకునే విషయంలో భయాందోళనలకు గురవుతున్నారని తల్లిదండ్రులు పేర్కొన్నారు. రవాణా సౌకర్యం లేకపోవడం వల్ల విద్యార్థుల విద్యాభ్యాసానికి అంతరాయం కలగడమే కాకుండా, వారి భద్రతపై కూడా ఆందోళన నెలకొంటోందని తెలిపారు. ఇకనైనా అధికారులు, ఆర్టీసీ అధికారులు స్పందించి నాగేపల్లి గ్రామం వైపు విద్యార్థుల కోసం ప్రత్యేకంగా కొత్త బస్సును ఏర్పాటు చేయాలని విద్యార్థినీ విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కోరారు. ఉదయం పాఠశాల సమయానికి, సాయంత్రం పాఠశాలలు ముగిసే సమయానికి అనుగుణంగా బస్సు రాకపోకలు ఉండేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. విద్యార్థుల విద్యాభ్యాసం, భద్రతను దృష్టిలో ఉంచుకుని సమయపాలనతో కూడిన ప్రత్యేక ఆర్టీసీ బస్సును వెంటనే ఏర్పాటు చేయాలని విద్యార్థులు డిమాండ్ చేశారు.

## కూటమి ప్రభుత్వం లో మహిళలదే భవిష్యత్, ఒక లక్ష్యంతో ప్రతిఒక్కరు ముందడుగు వేయండి



బాలికలారా మీ బంగారు భవిష్యత్ ను సరైన మార్గంలో తీర్చిదిద్దుకోండి

**పుట్టపర్తి (వైద్యం) ఆగస్టు 11 ప్రభాతవార్త**

బాలికలు తమ లక్ష్యాలను నిర్దేశించుకుని, కష్టపడి సాధించేందుకు ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేయాలని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తెలిపారు. మంగళవారం, పుట్టపర్తి మామిళ్ళకుంట క్రాస్ లోని ఎస్ జి ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన బాలికే భవిష్యత్తు కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్, ఎస్పీ సతీష్ కుమార్, హాజరై విద్యార్థినులను ఉద్దేశించి మాట్లాడారు. బాలికలు తమలో ఉన్న ప్రతిభను గుర్తించి, జీవితం లో ఒక స్పష్టమైన లక్ష్యాన్ని ఏర్పరచుకుని దానిని సాధించే దిశగా నిరంతరం కృషి చేయాలని సూచించారు. విద్యతో పాటు క్రమశిక్షణ, పట్టుదల, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలను పెంపొందించుకోవాలని ఎమ్మెల్యే తెలిపారు. ఎదురయ్యే సవాళ్లకు భయపడకుండా, ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని బాలికలకు సూచించారు. నిత్య జీవితంలో ఎన్నో ఆటుపోట్లు కష్టాలను ఎదుర్కొని వివిధ రంగాలలో ఎంతో మంది మహిళలు మీరా కుమారీ, కిరణ్ బేడీ ఆనంద్ గోపాల్ జోషి లాంటి వారి ఎందరో అంతర్జాతీయంగా వారి రంగాల్లో రాణించారని గుర్తు చేశారు. నిత్యం మనకు ఎదురవుతున్న ఒత్తిడి ని జయిస్తూ విజయం వైపు తమ ప్రయాణాన్ని కొనసాగించాలని బాలికలకు తెలియజేశారు. మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ ప్రతి మనిషి కష్టపడే తత్వాన్ని అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. విద్య ఉంటే అంతర్జాతీయంగా అన్ని రంగాల్లో రాణించవచ్చని ప్రత్యేకంగా గుర్తు చేశారు. ప్రతి ఒక్కరి తలరాతను మార్చే శక్తి విద్యకు మాత్రమే ఉందని పేర్కొన్నారు. నేడు మహిళలు ఎంతో శక్తివంతులని వారు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి సవిత, జిల్లా కలెక్టర్ శ్యామ్ ప్రసాద్, జిల్లా ఎస్పీ సతీష్ కుమార్, ఏఎస్పీ అంకిత సురానా, ఆర్డీఓ సువర్ణ, పద్మశ్రీ, అర్జున అవార్డు గ్రహీత మాలతీ హుల్లా, ప్రముఖ సైకాలజిస్ట్ సుధీంద్ర సాంద్ర, సాగర కార్పొరేషన్ చైర్మన్ వెంకటరమణ, ఐసీడీఎస్ పీడీ ప్రమీల లు బాలికల బాధ్యతలు రక్షణ భవిష్యత్తు కార్య చరణ పై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఎస్టీ కమిషన్ సభ్యులు సోమలా నాయక్, డీఈఓ కిష్టప్ప, డిఎంహెచ్వో ఫైరోజ్ బేగం, ఇతర శాఖల అధికారులు, కూటమి పార్టీల ప్రజా ప్రతినిధులు, శ్రీకాళహస్తి బోర్డు మెంబర్ లక్ష్మినారాయణ, ఇతర ప్రజా ప్రతినిధులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జ్ఞాన జ్యోతి రెండో సంవత్సరం శిక్షణా కార్యక్రమం



**బెలుగుప్ప ఆగస్టు 11 ప్రభాతవార్త**

మండల వనరుల కేంద్రంలో జ్ఞాన జ్యోతి రెండో సంవత్సరం శిక్షణా కార్యక్రమాన్ని మండల విద్యాధికారులు గోవిందరాజులు హరికృష్ణ జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయుడు వెంకట ప్రసాద్ ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సూపర్వైజర్ రమాదేవి మాట్లాడుతూ నవ చేతన ఆధార్ శీల కార్యక్రమాల ద్వారా 0 నుండి 6 సంవత్సరాల పిల్లలకు అంగన్వాడి పిల్లలను శారీరికంగా మానసికంగా సామాజికంగా సాంస్కృతిక్కగా అన్ని రంగాలలో అభివృద్ధి చేయడానికి ఈ జ్ఞాన జ్యోతి శిక్షణా కార్యక్రమాన్ని ఉపయోగించుకోవాల్సిందిగా అంగన్వాడి టీచర్లు ను సూచించడం జరిగింది డిస్టిక్ రిసోర్స్ పర్సన్స్ గా మోహన్ రాజు వజీర్ భాష నాగేంద్ర టీచర్లు కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణీ స్త్రీలకు ప్రత్యేక పరీక్షలు



**బెలుగుప్ప ఆగస్టు 11 ప్రభాతవార్త**

బెలుగుప్ప ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రధానమంత్రి సురక్షిత మాతృత్వ అభయన్ పథకం భాగంగా మంగళవారం డాక్టర్ ఎన్ హిమబిందు ఆధ్వర్యంలో ప్రతినెల గర్భిణీ స్త్రీలకు పరీక్షించి వారికి రక్త శాతము బిపి పరీక్షలు చేయడం గర్భిణీ స్త్రీలను అంగన్వాడీ కేంద్రంలో ఇచ్చే పౌష్టికాహారం మంచి ఆకుకూరలు తీసుకోవాలని ఆరోగ్య సలహాలు తెలపడం జరిగింది ఈ కార్యక్రమంలో కీర్తిశేషులు పాటిల్ చంద్రశేఖర్ రెడ్డి జ్ఞాపకార్థం కుమారుడు పాటిల్ కొండారెడ్డి వారి కుటుంబ సభ్యులు ఈరోజు నూరు మంది గర్భిణీ స్త్రీలకు ఉచిత భోజనం ప్రతి నెల ఏర్పాటు చేస్తున్నారు ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్వైజర్ వెంకటరమణ పద్మావతి సరోజ సూపర్వైజర్ నాగమణి నర్సులు ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## వింతవ్యాదితో బాధపడుతున్న కవలపిల్లల్లో ఒకరు మృతి

**బ్రహ్మసముద్రం ఆగస్ట్ 11 ప్రభాతవార్త**



మృతి చెందిన చిన్నారి

బ్రహ్మసముద్రం మండలం వేపులపర్తి గ్రామానికి చెందిన బుసప్ప గారి సురేష్ శాంతిల కూతుర్లు వింత వ్యాధి తో బాధ పడుతున్న విషయం తెలిసినదే కల్యాణ దుర్గం శాసనసభ్యులు అమిలినేని సురేంద్ర బాబు ఆ కవలలవైద్యకర్చులకుగాను 50.000 ఆర్థిక సాయం చేసారు మంగళవారం హైదరాబాద్ కు వైద్యం నిమిత్తం వారిని తీసికెళ్ళుతుండగా మధ్యదారి లో యోసువికశ్రీ (4) మృతి చెందింది వివరాలు తెలియాల్సి ఉంది.

## ఘనంగా మారమ్మ దేవి జాతర వేడుకలు

**అగళి, ఆగస్టు 11 ప్రభాతవార్త**



మారమ్మ దేవత

మండల కేంద్రమైన అగళిలో వెలసిన పురాతనమైన మారమ్మ దేవత వేడుకలు గత రెండు రోజులుగా ఘనంగా జరుగుతున్నాయి. 12 కయ్యావాడాస్తులు చేరి ఘనంగా నిర్వహించారు. కరణం ప్రకాష్ పురోహితులు సుబ్రమణ్య శాస్త్రి, సీతారామశాస్త్రి గౌడులు దేవరాజు దొడ్డ రంగయ్య గౌడ్ ఆధ్వర్యం లో ఈ వేడుకలను ఘనంగా నిర్వహించారు. రెండు రోజులపాటు వివిధ రకాల పూలతో విద్యుత్ దీపాలతో హోమాలతో అభిషేకలతో అమ్మవారిని పూజించారు. అగళితోపాటు రామాపురం ఎంఎం పాలెం గ్రామస్తులు ఘనంగా నిర్వహించారు. ముఖ్యంగా మహిళ భక్తులు దేవికి అందంగా లంక రించిన హారతులను ఊరేగింపుగా వచ్చి దేవాలయం చుట్టూ ప్రదర్శన చేసి అనంతరం దేవాలయంపై గన్నేరు పూలు వేపాకులు చెలువ పిండి తో తయా రుచేసిన బోనాలను ఆలయం పై వేశారు మహా మంగళహారతి అనంతరం ఆలయ మండలి వారు ప్రసాదాన్ని వితరణ చేశారు. ఎస్సై రంగడు యాదవ్ ఏఎస్ఐలు పోలీస్ సిబ్బంది బట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు.

## ఆర్డీవో నాగప్రసన్నలక్ష్మి పర్యటన విచారించి న్యాయం చేస్తాం

**అగళి, ఆగస్టు 11 ప్రభాతవార్త**

వార్త ప్రభావం

చెరువు భూములను అన్యాక్రాంతం చేసిన ఘనులు అనే శీర్షికన వార్తలో వెలువడిన కథనానికి ఆర్డిఓ నాగప్రసన్నలక్ష్మి స్పందించారు. నరసంభూతి గ్రామంలో కొందరు స్వార్ధపరులు దాదాపు 41 ఎకరాల చెరువు భూమిని ఆక్రమించిన విషయాన్ని ఆర్డీవోకు గ్రామస్తులు విన్నవించడంతోపాటు చెరువు భూములను చేదును చేస్తుండగా వందలాదిమంది గ్రామస్తులు అడ్డుకున్న విషయం పాఠకులకు విధితమే అందుకు స్పందించిన ఆర్డీవో ఆక్రమించిన అన్యాక్రాంతమైన భూమిని ప్రత్యక్షంగా పరిశీలించి ఆ పట్టాలను రద్దుచేసి న్యాయం చేస్తామని గ్రామస్తులకు ఆర్డిఓ హామీ ఇచ్చారు.

## రోడ్డు భద్రత నియమాలు, నేరాలపై పోలీసుల అవగాహన కార్యక్రమం



ప్రజలకు అవగాహన కల్పిస్తున్న ఎస్ఐ

**గుడిబండ ఆగస్టు 11 ప్రభాతవార్త**

మండల పరిధిలోని కెకె పాళ్యం, మొరుబాగులు గ్రామాల్లో ఎస్ఐ రమేష్‌బాబు పోలీసు సిబ్బందితో కలిసి ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలపై జరుగుతున్న నేరాలు, పోక్సో కేసుల వల్ల కలిగే పరిణామాలపై అవగాహన కల్పించారు. అలాగే రోడ్డు భద్రతా నియమాలు పాటించడం, బైండ్ఓవర్ నిబంధనలను ఉల్లంఘిస్తే ఎదురయ్యే చట్టపరమైన పరిణామాలు, అత్యవసర సమయంలో డయల్ 100, 112 సేవలను వినియోగించుకోవాలని సూచించారు. గ్రామాల్లో సీసీ కెమెరాల ప్రాధాన్యతను వివరించారు. ప్రస్తుతం జరుగుతున్న వివిధ రకాల సైబర్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, సైబర్ నేరానికి గురైన వెంటనే 1930కు ఫిర్యాదు చేయడం ద్వారా మోసపోయిన నగదును నిలుపుదల చేసే అవకాశం ఉంటుందని తెలిపారు. ఎలాంటి అనుమానాస్పద ఫోన్ కాల్స్, సందేశాలు, లింక్‌లను నమ్మవద్దని ప్రజలకు సూచించారు.

## బ్రాహ్మణ సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

**చిలమత్తూరు, ఆగస్టు 11 ప్రభాతవార్త**




ఎం.లక్ష్మీనరసింహప్రసాద్

చిలమత్తూరు మండల బ్రాహ్మణ సంఘం నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఎన్నుకున్నారు. ఇందులో భాగంగా బ్రాహ్మణ సంఘం అధ్యక్షులుగా ఎం.లక్ష్మీనరసింహప్రసాద్‌ను ఎన్నుకోగా ఉపాధ్యక్షులుగా హెచ్.వి. మంజునాథ్ బట్టు, కార్యదర్శిగా కె.హర్షవర్ధన్‌రావు. సహాయ కార్యదర్శిగా బాలాజీరావు, కోశాధికారిగా పి.వెంకటేష్, సహాయ కోశాధికారిగా కె.సునీల్ కుమార్, డి.ఎస్ సుధాకర్‌రావును ఎన్నుకోవడం జరిగింది. అదే విధంగా సంఘం ముఖ్య సలహాదారులుగా కె.ప్రకాష్‌రావు, కె.సత్యనారాయణ రావు, డి.ఎల్‌నరహరిశాస్త్రి, ఓ.నందకిషోర్, భాస్కర్‌లనుఎన్నుకోవడం జరిగింది.

## 5 నెలలుగా జీతాలు ఇవ్వకపోతే మా గతేంటి

- గోరంట్ల మేజర్ పంచాయతీ పారిశుద్ధ్య కార్మికుల గగ్గోలు
- ఎంపిడిఒకు వినతిపత్రం అందజేసిన కార్మికులు



ఎంపిడిఒకు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

**గోరంట్ల, ఆగస్టు 11 ప్రభాతవార్త**

గోరంట్ల మేజర్ పంచాయతీలోని పారిశుద్ధ్య కార్మికులుగా నిరంతరం పని చేస్తున్నామని గత ఐదు నెలలుగా జీతాలు లేక మా కుటుంబ జీవనం ఇబ్బందిగా మారిందని మండల ఎంపిడిఒ కమలాబాయికి పంచాయతీ కార్మికులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కార్మిక యూనియన్ నాయకులు నారాయణరెడ్డి, చిన్నప్పయ్య ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడంతో స్పందించిన అధికారులు తక్షణమే రెండు నెలల జీతాలు ఇస్తామని హామీ ఇచ్చినట్లు కార్మికులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మేస్త్రి గణేష్‌సింగ్, సుబ్బమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రికి ఆహ్వానం పలికిన టీడీపీ నాయకులు పవన్‌కుమార్‌గౌడ్

**గుంతకల్లు, ఆగస్టు 11 ప్రభాతవార్త**



మంత్రికి స్వాగతం పలుకుతున్న టిడిపి నాయకులు

రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్.సవితమ్మకు టిడిపి యువ నాయకులు పవన్‌కుమార్‌గౌడ్ స్వాగతం పలికారు. మంగళవారం ఆమె పట్టణంలోని మహాత్మా జ్యోతిబాపూలే బాలికల రెసిడెన్షియల్ పాఠశాల ప్రారంభోత్సవానికి ఇక్కడికి వచ్చారు. ఈ సందర్భంగా ఆమెకు స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు. మంత్రిని కలిసిన వారిలో కురువ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కురుబ చంద్రశేఖర్, తదితరులు ఉన్నారు.

# ఓటర్ల సమస్యలపై తహసీల్దార్‌ను కలిసిన వైసీపీ నాయకులు



తాసిల్దారులు కలిసిన వైసీపీ నాయకులు

నార్పల, ఆగస్టు 11, ప్రభాతవార్త

ఏవైనా సమస్యలు ఉన్నాయని పేర్కొంటూ ఓటర్ల జాబితా నుంచి తొలగించిన ఓటర్లకు సంబంధిత ఫారాలను అందజేసినప్పటికీ, వాటిపై బూత్ లెవల్ అధికారులు సక్రమంగా స్పందించడం లేదని సింగనమల సమన్వయకర్త,మాజీ మంత్రి డాక్టర్ సాకే శైలజానాథ్, మరియు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి నార్పల సత్యనారాయణ రెడ్డి నార్పల తహసీల్దార్‌ను కలిసి సమస్యలను వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఓటర్ల జాబితాలో పేర్లు తొలగించబడిన వారికి నిబంధనల ప్రకారం సంబంధిత ఫారాలను అందజేయడం జరిగిందని తెలిపారు. అయితే ఫారాలపై తమ సమస్యలను తెలియజేసేందుకు, వివరాలను సరిచేసుకునేందుకు ప్రయత్నిస్తున్న ఓటర్లకు కొంతమంది బిఎల్వోలు సక్రమంగా స్పందించడం లేదని తహసీల్దార్ దృష్టికి తీసుకెళ్లారు. ఓటు హక్కు ప్రతి పౌరుడికి రాజ్యాంగం కల్పించిన హక్కు అని, అర్హత ఉన్న ఏ ఒక్కరి ఓటు కూడా అన్యాయంగా తొలగిపోకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని తాసిల్దార్ కు తెలియజేశారు. ఓటర్ల నుంచి వచ్చే అభ్యంతరాలు, దరఖాస్తులను నిబంధనల ప్రకారం పరిశీలించి పరిష్కరించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైసీపీ మండల కన్వీనర్ ఖాదర్ వలీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ప్రతాపరెడ్డి, మండల అధ్యక్షులు నాగేశ్వరరావు, సింగనమల బీసీ సెల్ అధ్యక్షులు ఫణింద్ర, వైసీపీ ఎస్సీ సెల్ అధ్యక్షులు ప్రభుదాస్, గోపాల్ రెడ్డి, ముచ్చుకుంటపల్లి నారాయణరెడ్డి, తుంపెర పక్కిరెడ్డి, కోనంకి రంగయ్య, నాగలింగారెడ్డి, లక్ష్మీ రెడ్డి, శివ శంకర్ రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు శంకర్, సాకే రామాంజనేయులు, గవ్వల సాయి కృష్ణ, సోహెల్, హరినాథ్ రెడ్డి, మహేష్ నాయక్ వైయస్సార్ వైసిపి నాయకులు కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# పిల్లలకు పౌష్టిక ఆహారంతో పాటు అర్థమయ్యే విధంగా బోధించాలి

**నవ చేతన కార్యక్రమం పై అంగన్వాడి వర్కర్లకు శిక్షణ తరగతులు**

**మండల విద్యాశాఖ అధికారి మల్లికార్జున**



మాట్లాడుతున్న మండల విద్యాశాఖ అధికారి మల్లికార్జున

రాప్తాడు ఆగస్టు 11 ప్రభాత వార్త

పిల్లలకు పౌష్టిక ఆహారంతో పాటు అర్థమయ్యే విధంగా బోధించాలని రాప్తాడు మండల విద్యాశాఖ అధికారి మల్లికార్జున పేర్కొన్నారు. మంగళవారం రాప్తాడు మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ జడ్పీహెచ్ఎస్ స్కూల్ నందు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన జ్ఞాన జ్యోతి శిక్షణ కార్యక్రమాని నిర్వహించారు, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాశాఖ అధికారి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ శిక్షణ కార్యక్రమానికి మండలంలో అంగనవాడి వర్కర్లు. 44 మందికి ఈనెల 11, 12 ,13 వ తేదీలలో శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు అలాగే రెండో విడత ఈనెల 22, 23 ,24వ తేదీలలో రాప్తాడు మండలం నందు ఈ శిక్షణ కార్యక్రమాలు జరుగుచున్నవి. ఈ శిక్షణ తరగతులలో భాగంగా 03 సంవత్సరాల పిల్లలలో" నవచేతన" కార్యక్రమం పైన తీసుకోవలసిన జాగ్రత్తలు మరియు హెల్త్ చెకప్స్ మరియు పౌష్టికాహారం పైన మరియు 3 6 సంవత్సరాల పిల్లలలో ఆధార్ శీల కార్యక్రమంలో భాగంగా ప్రీస్కూల్ పిల్లల్లో జరిగే మానసిక, శారీరక ,సాంఘిక అభివృద్ధి గురించి మరియు పిల్లలకు ఏ విధంగా బోధించాలి అనే విషయాలపై అంగన్వాడి వర్కర్లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా డిఆర్పీలు వెంకట నాయుడు,సూర్యనారాయణ,మరియు ఐసిడిఎస్ సూపర్వైజర్లు లీలావతి ,శ్రీవాణి మరియు అంగన్వాడి వర్కర్లు తదితరులు హాజరయ్యారు.

# ఏపీ మోడల్ స్కూల్‌లో సాయిల్ హెల్త్ ప్రోగ్రామ్..




పాఠశాల విద్యార్థులతో మట్టి నమూనాల సేకరణలో వ్యవసాయ శాఖ అధికారులు, ఉపాధ్యాయులు.

గార్లదిన్నె, ఆగస్టు 11, ప్రభాత వార్త

ఏపీ మోడల్ స్కూల్‌లో స్కూల్ సాయిల్ హెల్త్ ప్రోగ్రామ్ నిర్వహించారు. మండల వ్యవసాయ అధికారి సోమశేఖర్ భూసార పరీక్షల ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. అనంతరం అనంతపురం భూసార పరీక్ష కేంద్రం అధికారులు శ్రీనాథ్‌రెడ్డి, మెహరున్నీసా బేగం, శేఖర్‌రెడ్డి మట్టి నమూనాల సేకరణ, పరీక్షల విధానం, రైతులకు కలిగే ప్రయోజనాలను వివరించారు. భూసార పరీక్షల ఆధారంగా ఎరువులు వాడితే పెట్టుబడి ఖర్చులు తగ్గడంతో పాటు భూమి ఆరోగ్యం మెరుగుపడుతుందని తెలిపారు. విద్యార్థులతో కలిసి పాఠశాల ప్రాంగణంలో మట్టి నమూనాలను సేకరించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ సతీష్, ఏఈఓ శ్రీవాణి, ఆత్మా ఏటీఎం అనురాధ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కోటంకలో సుబ్రహ్మణ్య స్వామికి ప్రత్యేక పూజలు



పుష్పాలంకరణలో గుంటి కింద సుబ్రహ్మణ్య స్వామి

గార్లదిన్నె, ఆగస్టు 11,ప్రభాతవార్త

గార్లదిన్నె మండలంలోని కోటంక గ్రామంలో వెలసిన గుంటి కింద సుబ్రహ్మణ్య స్వామివారికి మంగళవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు వైద్యం రామాచార్యులు స్వామివారికి అభిషేకం, ప్రత్యేక అలంకరణ చేసి పూజా కార్యక్రమాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారిని వివిధ రకాల పుష్పాలతో సుందరంగా అలంకరించారు. భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకుని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు, మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ ప్రాంగణం భక్తులతో సందడిగా మారింది. స్వామివారి దర్శనం అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు.

# కీచక టీచర్లను సర్వీస్ నుంచి తొలగించాలి

**- జేఏసీ నేత అమర్ యాదవ్**



వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 11 ప్రభాతవార్త

విద్యార్థి, విద్యార్థుల, తల్లిదండ్రులను లైంగిక వేధింపులకు పాల్పడుతున్న ఉపాధ్యాయులైన శ్రీరామ్ మూర్తిని, రామాంజనేయులు పూర్తిగా సర్వీసు నుంచి తొలగించాలని ఆంధ్రప్రదేశ్ స్టూడెంట్ జేఏసీ నేతలు మంగళవారం నాడు డీఈవో అయూబ్ హుస్సేన్‌కి వినతిపత్రం సమర్పించారు. అనంతరం విలేకరుల సమావేశంలో అమర్ యాదవ్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఉన్న ప్రైవేట్, కార్పొరేట్, ప్రభుత్వ విద్యాసంస్థలలో విద్యార్థునులపైన, వారి తల్లిదండ్రుల పైన లైంగిక వేధింపులు రోజురోజుకు ఎక్కువైపోతున్నాయన్ని ఆవేదన వ్యక్తం చేశారు. సమాజం పట్ల అవగాహన లేని 13, 14 ఏళ్ల విద్యార్థునులపైన కొంతమంది ఉపాధ్యాయులు కామంతో మాయ మాటలు చెప్పి, చాక్లెట్లు, బిస్కెట్లు, మంచి డ్రెస్సులు, పరీక్షలలో మంచి మార్కులు వేస్తామని చిన్నపిల్లలు లొంగ తీసుకొని శారీరకంగా వాడుకొని వేధింపులకు గురవుతున్నారు. ఇలాంటి వ్యక్తుల పైన ఫోక్స కేసులు నమోదు చేసి ప్రభుత్వ ఉద్యోగులను సర్వీస్ నుంచి పూర్తిస్థాయిగా తొలగించి, వారిని ఉరితీయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను అమర్ యాదవ్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విజయ్, బీసీ రాజేష్, గోవింద్ నాయక్, గోవర్ధన్, విగ్నేష్, తదితరులు పాల్గొన్నారు.

# ఇన్ సర్వీస్ టీచర్లకు టెట్‌ను రద్దు చేయాలి



ఎమ్మెల్సీకి వినతిపత్రం అందజేస్తున్న పిఆర్‌టియు నేతలు

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 11 ప్రభాతవార్త

ఇన్‌సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ పరీక్ష నిర్వహణ-చట్ట సవరణ ద్వారా వెసులుబాటు కల్పించాలని శాసన మండలి సభ్యులు ఎంవి. రామచంద్రా రెడ్డినికి పిఆర్‌టియు నేతలు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కేంద్ర విద్యాశాఖ మంత్రి గారి దృష్టికి తీసుకువెళ్లి, క్రింది డిమాండ్లను కేంద్ర ప్రభుత్వం ముందు బలంగా వినిపించి, పరిష్కారానికి కృషి చేయాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు యన్.విష్ణువర్ధన్ రెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు టి.చంద్రశేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటి సమస్యను తీర్చాలని సిపిఐ ఆందోళన

బుక్కరాయసముద్రం ఆగస్టు 11 ప్రభాతవార్త



తాగునీటికోసం నేలపై కూర్చొని ఆందోళన చేస్తున్న సిపిఐ నాయకులు

మండలంలోని దండువారిపల్లి, బుక్కరాయసముద్రం పంచాయితీ పరిధిలోని ఏపీబర్డన్ కాలనిల్లో తాగునీటి సమస్య పరిష్కరించాలని సిపిఐ శింగనమల నియోజకవర్గం కార్యదర్శి నారాయణస్వామి ఆధ్వర్యంలో ఎంపిడివో కార్యాలయంలో నేలపై కూర్చొని ఆదోళన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లడుతూ గత కొన్ని సంవత్సరాల నుండి తాగునీటికొరకు అనేక ఇబ్బందులు పడుచున్నాం,తాగునీటి సమస్యను పరిష్కరించాలని అనేక మార్లు సంబందిత అధికార్లకు విన్నవించుకున్నా పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తంచేశారు.అనంతరం ఎంపిడివో సాల్మన్ మాట్లడుతూ అవసరమైతే కొత్తబోరు వేయించి తాగునీటి సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.ఈ ఆందోళన కార్యక్రమంలో సిపిఐ నారాయణస్వామి తోపాటు మండల కార్యదర్శి రామక్రిష్ణ,తిరుపతయ్య,తోపాటు కాలని వాసులు తదితిరులు పాల్గొన్నారు.

# డీఎస్సీ పై వైకాపా నాయకులు ఆసత్య ప్రచారాలు తగదు



విలేకర్ల సమావేశంలో మాట్లడుతున్న టిడిపి నాయకులు

బుక్కరాయసముద్రం ఆగస్టు 11 ప్రభాతవార్త

మెగా డీఎస్సీ పై వైకాపా నాయకుల ఆసత్య ప్రచారాలు తగదు వైకాపా పార్టీ ఉనికిని కాపాడుకోవడంకోసం అసత్య ప్రచారాలు చేస్తున్నారు. డీఎస్సీ గురించి మాట్లడే అర్హత వారికి లేదని టిడిపి మండల కన్వీనర్ లక్ష్మినారాయణ,సింగిల్‌విండో అధ్యక్షులు కేశన్న,రామక్రిష్ణ,మాజీ సర్పంచు నారాయణస్వామి అన్నారు.మంగళవారం బుక్కరాయసముద్రం మండల కేంద్రంలోని సింగిల్ విండో కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లడుతూ డీఎస్సీలో అవకతవకలు జరిగాయని మీరు ఆరోపిస్తున్నారు,విద్యాశాఖమంత్రి నారాలోకేష్ చర్చలకు సిద్దమా అని వైకాపాకు సవాల్ విసిరినారు.ఎక్కడైన ఎప్పుడైనా డేటు,సమయం చెప్పండి మేము నిరూపిస్తామన్నారు.సవాల్‌ను స్వీకరించలేకపోతున్నారు.ఈ మద్యనే కర్నూల్ జిల్లా లో కొండారెడ్డి బురుజుదగ్గర డీఎస్సీలో టీచ్చర్‌పోస్టులు సాదించిన ఉద్యోగస్తులు మేము గత 6,7 సంవత్సరాలు కష్టపడి చదివి డీఎస్సీలో ఉద్యోగాలు సాదించామని శాంతియుత ర్యాలీలు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించారు.కూటమి ప్రభుత్వంలో 16347 టీచ్చర్ పోస్టులు భర్తీచేసిన ఘనత మా విద్యాశాఖమంత్రి నారాలోకేష్‌కు చెందుతుందన్నారు. ఏ ఒక్క విద్యార్థి అయినా నేను డీఎస్సీలో అర్హతసాదించినాను నాకు ఉద్యోగం రాలేదని ఏ ఒక్కరైనా రోడ్డు ఎక్కెరా,టీచ్చరు పోస్టులతోపాటు పోలీసు ఉద్యోగాలు నియమించి రాష్ట్రన్ని అభివృద్దిబాటలో నడుస్తాఉంది.డీఎస్సీ పై వైకాపా హైకోర్టు,సుప్రీమ్‌కోర్టుకు వెళ్ళినారు అక్కడకూడ తిరస్కరించారు.

# ఒకేషనల్ కోర్సులో అతిథి అధ్యాపకుల పోస్టులకు దరఖాస్తు చేసుకోండి

**- జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జి.కవిత**



ప్రిన్సిపాల్ జి.కవిత

శింగనమల, ఆగస్టు 11 ప్రభాతవార్త


మండలకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 2026-27 విద్యా సంవత్సరానికి ఒకేషనల్ కోర్సు ఎంఎల్‌టి (మెడికల్ ల్యాబ్ టెక్నీషియన్) మంజూరు అయిందని - జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జి.కవిత తెలిపారు. మంగళవారం ఆమె పత్రికా ప్రకటన విడుదల చేస్తూ ఈ కోర్సులో బోధించడానికి అతిథి అధ్యాపకులుగా పని చేయటానికి అర్హత కలిగిన వారు 17-8-2026 వ తేది సాయంత్రం 4:00 గంటలలోపు కళాశాలలో వారి బయోడేటా సమర్పించాలన్నారు. గడువు ముగిసిన తర్వాత వచ్చిన దరఖాస్తులను స్వీకరించబడవని, ఎమ్మెల్టీ కోర్సును బోధించడానికి కావాల్సిన అర్హతలు ఎమ్మెస్సీ బయో కెమిస్ట్రీ, ఎమ్మెల్సీ మైక్రోబయాలజీ, ఎంబిబి ఫార్మసీ వంటి తత్సమ అర్హత కలిగిన వారు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ జి.కవిత తెలిపారు.

# ప్రథమ చికిత్స పై శిక్షణా తరగతులు

అనంతపురం వైద్యం ఆగస్టు 11 ప్రభాతవార్త

ఇండియన్ రెడ్‌క్రాస్‌సొసైటీ అనంతపురంశాఖ ఆధ్వర్యంలో ఈనెల 13 , 14వ తేదీలలో ప్రథమచికిత్స పై శిక్షణ తరగతులు నిర్వహించబడునని సంస్థ ట్రెజరర్ సుంకర రమేష్ ఒక ప్రకటనలో తెలిపారు. అనంతపురం జిల్లాలోని చిన్న మధ్యతరగతి పరిశ్రమంలోని ఉద్యోగస్తులు, విద్యాసంస్థల నందు, పోలీస్ శాఖ, ప్రభుత్వ ప్రైవేటు రంగంలో పనిచేసే వ్యక్తులు ప్రొఫెషనల్ ఫస్ట్ ఎయిడ్ ట్రైనింగ్ శిక్షణ తరగతులు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ అనంతపూర్ శాఖ పాతూరు నందు నిర్వహించబడునని ఆసక్తి కలవారు సెల్ 8374390572 నెంబర్‌కు సంప్రదించాలని సూచించారు.

# విద్యార్థులు తమ అనుభవాలు, సామర్థ్యాల ఆధారంగా విద్యను అభ్యసించే లాగా ఉపాధ్యాయులు మార్గదర్శకం చేయాలి



మాట్లాడుతున్న జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ ఎన్.అయూబ్ హుస్సేన్

అనంతపురం న్యూటౌన్, ఆగస్టు 11 ప్రభాతవార్త

జిల్లా సైన్స్ కేంద్రంలో డివిజన్ల వారీగా సైన్స్ ఉపాధ్యాయులకు జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్, ఇన్స్పైర్ మనక్, విద్యార్థి విజ్ఞాన్ మంథన్ వంటి వైజ్ఞానిక పోటీలలో విద్యార్థులను ఏ విధంగా నమోదు చేయాలి అనే అవగాహన కార్యక్ర మానికి హాజరైన గుంతకల్ డివిజ న్ పరిధిలోని సైన్స్ ఉపాధ్యాయు లును ఉద్దేశించి జిల్లా విద్యాశాఖ అధికారి అయూబ్‌హుస్సేన్ మాట్లా డుతూ జాతీయ విద్యా ప్రణాళిక 2020 ప్రకారం విద్యార్థిని విద్యార్థులు తమ అనుభవాల ఆధారంగా, సామర్థ్యాల ఆధారంగా విద్యాభ్యాసన జరిగే జరిపే విధంగా ఉపాధ్యాయులు సౌకర్యకర్తలగాఉండి మార్గనిర్దేశం చేయాలని బట్టీవిధానానికి స్వస్తి పలకాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైన్ సెంటర్ క్యూరేటర్ బాలమురళి, జిల్లా సైన్స్ ఆఫీసర్ నరసింహారెడ్డి, జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ జిల్లా సమన్వయ కర్త ఆనంద భాస్కర్ రెడ్డి, జిల్లా అకాడమిక్ సమన్వయ కర్త మేడా ప్రసాద్, రిసోర్స్ పర్సన్స్‌గా సైన్స్ ఉపాధ్యాయులు శామ్యూల్ ప్రతాప్, శైలజ, వసంతరాణి, సతీష్‌లు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాలలో గర్భవతులకు కిషోర బాలికలకు మెరుగైన సేవలు అందించాలి

**- ఎంఈఓ-2 శివ ప్రసాద్**



జ్యోతి ప్రజ్వలన చేస్తున్న దృశ్యం

శింగనమల, ఆగస్టు 11 ప్రభాతవార్త

అంగన్వాడీ కేంద్రాలలో గర్భవతులకు, బాలింతలకు, కిషోర బాలికలకు మరింత మెరుగైన సేవలు అందించాలని ఎంఈఓ-2 శివ ప్రసాద్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ హై స్కూల్‌లో అంగన్వాడీ కార్యకర్తలకు మూడు రోజుల శిక్షణ కార్యక్రమాన్ని ఆయన జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. అంగన్వాడీ కేంద్రాల ద్వారా చిన్నారులు, గర్బిణీలు, బాలింతలు, కిషోర బాలికలకు మెరుగైన సేవలు అందించేందుకు అధికారులు ప్రత్యేక చర్యలు చేపడుతున్నారని ప్రాథమిక విద్యతోపాటు చిన్నారుల ఆరోగ్యం, సరైన పోషకాహారం అందించడం కూడా చాలా అవసరం అన్నారు. నవ ఛేతన యాప్‌పై అంగన్వాడీ కార్యకర్తలకు శిక్షణ ఇవ్వడం ద్వారా ప్రస్తుతం అందుతున్న సేవలను మరింత సమర్థవంతంగా అందించ వచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌పిలు పరుశురాముడు, శ్రీనివాసులు, రామ్మూర్తి, ప్రధానోపాధ్యాయురాలుచంద్రకళ, ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు కల్పన, నేతాజీ, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# సైబర్ నేరగాళ్ల పట్ల అప్రమత్తంగా ఉండాలి - ఎస్ఐ కె.ప్రసాద్



గ్రామస్తులతో మాట్లాడుతున్న ఎస్ఐ కె.ప్రసాద్

శింగనమల, ఆగస్టు 11 ప్రభాతవార్త

మండల పరిధిలోని సోదనపల్లి గ్రామంలో మంగళవారం శింగనమల ఎస్ఐ కె.ప్రసాద్ స్ట్రీట్‌కార్నర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామస్తులతో మాట్లాడుతూ.. స్మార్ట్ ఫోన్ వినియోగదారులు సైబర్‌మోసగాళ్లపట్ల అప్రమత్తంగా ఉండాలని, బ్యాంకు ఖాతా వివరాలు, ఓటిపిలు, ఫోన్‌లో ఎవరికీ చెప్పకూడదని ఆయన సూచించారు. వాట్సాప్, మెసేజ్‌లకు వచ్చే గుర్తు తెలియని లింకులను క్లిక్ చేయరాదని తెలిపారు. యువతులు, మహిళల భద్రత కోసం పోలీసు శాఖ తీసుకుంటున్న చర్యలను వివరించి మహిళలు తమ మొబైల్‌లలో భద్రత యాప్‌లను విరివిగా డౌన్‌లోడ్ చేసుకోవాలని అవగాహన కల్పించారు. గ్రామాలలో పేకాట, గుట్కా, గంజాయి, విక్రయాలు, నాటుసారా వంటి చట్ట వ్యతిరేక పనులకు పాల్పడితే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవన్నారు.

# చెత్త నుండి సంపద తయారీ కేంద్రాన్ని తనిఖీ చేసిన డిడిఓ శకుంతల



సచివాలయ సిబ్బందితో మాట్లాడుతున్న డిడిఓ శకుంతల

శింగనమల, ఆగస్టు 11 ప్రభాతవార్త



వర్మి కంపోస్టు షెడ్డును పరిశీలిస్తున్న దృశ్యం

మండల పరిధిలోని వెస్ట్ నర్సాపురం శింగనమలలో చెత్త నుండి సంపద తయారీ కేంద్రాలను డిడిఓ, డిఎల్‌పిఓ శకుంతల మంగళవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె ఇంటింటికీ చెత్త సేకరణ మీద అవగాహనను క్లాప్ మిత్రలకు కల్పించారు. అనంతరం మండల పరిధిలోని వెస్ట్ నర్సాపురం గ్రామ స్వర్ణ కార్యాలయాన్ని ఆమె ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట డిప్యూటీ ఎంపిడిఓ విజయ్‌కుమార్, పంచాయితీ కార్యదర్శి మహాలక్ష్మి, సచివాలయ సిబ్బంది, క్లాప్ మిత్రలు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారుల సంఖ్య పెంచాలి -సిడిపిఓ లలితమ్మ




శిక్షణాతరగతుల్లో మాట్లడుతున్న సిడిపిఓ లలితమ్మ

బుక్కరాయసముద్రం ఆగస్టు 11 ప్రభాతవార్త

అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారుల సంఖ్య పెంచాలని సిడిపివో లలితమ్మ ఎంఈఓ నదియా బేగం అన్నారు.మంగళవారం బుక్కరాయసముద్రం మండల కేంద్రంలో ని ఎలిమెంటరీ పాఠశాలలో అంగన్వాడీ కార్యకర్తలకు మూడు రోజుల శిక్షణా తరగతులు ప్రారంబించారు.ఈ సందర్భంగా వారు మాట్లడుతూ అంగన్వాడీ కేంద్రాల్లో గర్బిణులు బాలింతలు,కిషోరుబాలికలకు మెరుగైన సేవలు అందించాలని అంగన్వాడీ కార్యకర్తలకు సూసించారు.కేంద్రాల్లో చిన్నారుల సంఖ్య పెరిగితేనే అంగన్వాడీ కేంద్రాలు మనుగడ సాధ్యమవుతుంది,తల్లిదండ్రులను ఒప్పించి కేంద్రాల్లో చిన్నారుల సంఖ్య పెంచాలి.పిల్లలకు నాణ్యమైన ఆహారం అందించాలని సూసించారు.ఈ కార్యక్రమంలో వారితోపాటు సూపర్వైజర్ కౌసల్య,శిక్షకులు సుంకన్న,శివారెడ్డి తదితిరులు పాల్గొన్నారు.

# జూనియర్ కళాశాల విద్యార్థులకు కంటి పరీక్షలు



విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

శింగనమల, ఆగస్టు 11 ప్రభాతవార్త

జిల్లా అంధత్వ నివారణ సంస్థ వారి ఆధ్వర్యంలో మంగళవారం మండలకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆప్తాల్మిక్ అధికారి వి.హరి ప్రసాద్ విద్యార్థులకు దృష్టిలోపాలకు సంబంధించి కంటి పరీక్షలు నిర్వహించినట్లు జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ జి.కవిత తెలిపారు. ఆమె పత్రికా ప్రకటన విడుదల చేస్తూ కళాశాలకు హాజరైన 80 మంది విద్యార్థులను పరీక్షించి అందులో 9 మందికి దృష్టిలోపాన్ని గుర్తించి కళ్ల అద్దాలు అవసరమని గుర్తించారు. ప్రభుత్వం మంజూరు చేసిన వెంటనే వారికి కళ్ల అద్దాలు పంపిణీ చేయడం జరుగుతుందని వారు తెలిపారు. ఈ సందర్భంగా కంటి ఆరోగ్యానికి సంబంధించి తీసుకోవాల్సిన జాగ్రత్తలు విటమిన్-ఎ అధికంగా గల ఆహారం, పదార్థాలు తదితర విషయాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తరిమెల పిహెచ్‌సి ఎంపిహెచ్‌ఈఓ చంద్రశేఖర్‌రెడ్డి, సిబ్బంది ఆంజినేయులు తదితరులు పాల్గొన్నారు.

# రైతుల పంట రుణాలు తక్షణమే మాఫీ చేయాలి

**-కాంగ్రెస్ పార్టీ పెనుకొండ నియోజకవర్గ ఇన్‌-చార్జ్ నరసింహులు డిమాండ్**



నియోజకవర్గ ఇన్‌-చార్జ్ నరసింహులు

గోరంట్ల, ఆగస్టు 11 ప్రభాతవార్త

ఎల్‌నినో ప్రభావం కారణంగా రాష్ట్రవ్యాప్తంగా ముఖ్యంగా రాయలసీమ ప్రాంతంలో తీవ్ర వర్షాభావ పరిస్థితులు నెలకొన్నాయని కాబట్టి రైతుల పంట రుణాలు తక్షణమే మాఫీ చేయాలని కాంగ్రెస్ పార్టీ పెనుకొండ నియోజకవర్గ ఇన్‌చార్జ్ నరసింహులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షపాతం లేక రైతులు పంటలు కూడా వేయలేని ధీన స్థితిలో ఉన్నారన్నారు. ఈ విపత్కర పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రాష్ట్రంలోని రైతులందరి రుణాలను చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం వెంటనే సంపూర్ణంగా రుణాలు మాఫీ చేయాలని పెనుకొండ కాంగ్రెస్ పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నామన్నారు. ఒకవైపు పారిశ్రామికవేత్తలకు భారీగా రాయితీలు ఇస్తున్న ప్రభుత్వం, అన్నదాతల విషయంలో మాత్రం తీవ్ర నిర్లక్ష్యాన్ని ప్రదర్శించడం విచారకరమన్నారు. రైతులను ఆదుకోవడానికి ప్రభుత్వం తక్షణమే స్పందించి సంపూర్ణ రుణమాఫీ ప్రకటించడంతో పాటు, పశువుల రక్షణ కోసం ఉచితంగా పశుగ్రాసాన్ని సరఫరా చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

**CHANGE OF NAME**

I, MADDA RUPA (old name) W/o MADDA RUDRAIAH, residing at 28-5-30-1, New Revenue Colony, Near Pavan Gas, Ananthapuramu, Andhra Pradesh- 515001, A.P. Changing my name from MADDA RUPA (old name) to **MADDA ROOPA** (new name). Hence forth, I am being **MADDA ROOPA** for all transactions.

**CHANGE OF SURNAME & NAME**

I,CHITTURU GOUSIYA (OLD SURNAME) D/o SHAMEEM BANU CHITTURU (old name), D.No. 6-1302, Bhagya Nagar ,Guntakal Anantapuramu Dist. A.P , Pin-515801, I have changed my Surname from CHITTURU GOUSIYA (Old SurName) To **CHUTTURU GOUSIYA** (New Surname) & I have Changed my Mother Name from SHAMEEM BANU CHITTURU (Old name) To **CHUTTURU SHAMEEM** (New Name) Hence forth my name & Mother's Name being called As **CHUTTURU GOUSIYA D/o CHUTTURU SHAMEEM** for all purpose.

04ATP13_04ATP13.qxd 11-08-2026 PM 10:26 Page 1



# ప్రజలకు మంచి సేవలు అందిస్తున్న ప్రభుత్వాన్ని ఆదరించండి

- క్షేత్రస్థాయిలో సమష్టిగా పనిచేసి కూటమి అభ్యర్థుల విజయానికి కృషి చేయాలి..

- కొత్తచెరువు మండలంలో నిర్వహించిన ఇంటింటికీ తెలుగుదేశం ప్రచార కార్యక్రమంలో పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి

**కొత్తచెరువు, ఆగస్టు 11 ప్రభాతవార్త**

ప్రజలకు మెరుగైన పాలన, సంక్షేమం, అభివృద్ధి అందిస్తున్న కూటమి ప్రభుత్వానికి ప్రజలు అండగా నిలవాలని పుట్టపర్తి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం కొత్తచెరువు మండలంలో నాగిరెడ్డిపల్లి లో నిర్వహించిన ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమంలో పాల్గొని ప్రజలతో సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడుతూ.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నామన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ, ప్రతి కుటుంబానికి ప్రభుత్వం అండగా నిలుస్తోందని తెలిపారు. గత వైసీపీ పాలనలో రాష్ట్ర అభివృద్ధి పూర్తిగా కుంటుపడిందని, ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించి రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టారని విమర్శించారు. రాష్ట్ర అభివృద్ధిని సర్వనాశనం చేసిన వైసీపీకి రాష్ట్రంలో ప్రజలు సరైన బుద్ధి చెప్పాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. గ్రామాల్లో ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి నిరంతరం కృషి చేయాలని సూచించారు. ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమంలో భాగంగా ఎమ్మెల్యే ప్రజలను నేరుగా కలిసి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై వివరించారు. ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీడీఓ నటరాజ్, ఇతర ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు టీడీపీ టౌన్ కన్వీనర్ ఒలిపి శ్రీనివాసులు ,మండల కన్వీనర్ రామకృష్ణ, టిడిపి సీనియర్ నాయకులు సాలక్క గారి శ్రీనివాసులు కురబ కార్పొరేషన్ డైరెక్టర్ శ్రీనివాసులు, సహకార సొసైటీ అధ్యక్షులు హరిప్రసాద్ నాగేంద్రప్రసాద్ ,నాయకులు, కాంట్రాక్టర్ లక్ష్మీనారాయణ, వెంకటేష్, శంకర్, మాధవి ,ముద్దుపాటి రవి, కిరణ్,సూర్య ప్రకాష్,పీవీ రమేష్‌నాయుడు,కూటమి నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజాప్రతినిధులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యతోపాటు క్రీడలను భాగస్వామ్యం చేసుకోవాలి

- శాప్ డైరెక్టర్ బొమ్మినేని శివ -జిల్లా స్థాయి ఛాంపియన్స్ షిప్ పోటీలలో సత్తా చాటిన క్రీడా కారులు



సమావేశంలో మాట్లాడుతున్న శాప్ డైరెక్టర్ బొమ్మినేని శివ



కబడ్డీలోతలపడుతున్న బాలికల జట్టు

**అనంతపురం సిటీ, ఆగస్టు 8 ప్రభాతవార్త**

ప్రతివిద్యార్థి విద్యతోపాటు క్రీడల లో భాగస్వామ్యం కావాలని శాప్ డైరెక్టర్ బొమ్మినేని శివ సూచించారు. అమరావతి ఛాంపియన్ షిప్ జిల్లా స్థాయి పోటీలు మంగళవారం ప్రారంభమయ్యాయి. మూడు రోజులపాటు జరగనున్న క్రీడా పోటీలను శాప్ డైరెక్టర్ బొమ్మినేని శివ ప్రారంభించారు. ఈ సందర్భంగా డిఎస్‌డిఓ మంజుళ అధ్యక్షతన నిర్వహించిన ప్రారంభ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తోందన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలను స్పోర్ట్స్ కోటా, రిజర్వేషన్లను సైతం పెంచిందన్నారు. విద్యార్థులు విద్యతోపాటు క్రీడలలోనూ రాణిస్తే ఉన్నత భవిష్యత్తు ఉంటుందని సూచించారు. డిఎస్‌డిఓ మంజుళ మాట్లాడుతూ.. అమరావతి ఛాంపియన్ షిప్ పోటీలలో నియోజకవర్గ స్థాయిలో ప్రతిభ కనబర్చిన క్రీడా జట్లు జిల్లా స్థాయిలో పాల్గొంటున్నాయన్నారు. జిల్లా స్థాయిలో ప్రతిభ కనబర్చిన క్రీడా కారులు రాష్ట్రస్థాయిలో ఎంపిక కానున్నారని పేర్కొన్నారు. క్రీడా స్ఫూర్తితో ప్రతి క్రీడాకారులు వ్యవహరించాలని సూచించారు. ఈ సందర్భంగా అండర్-17 క్రీడా కారులకు 12 విభాగాలలో క్రీడా పోటీలను నిర్వహించారు. కార్యక్రమంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా కార్యదర్శి శ్రీనివాసులు, పిఈటిల సంఘం రాష్ట్ర కార్యదర్శి నరసింహారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శిశిరాజులతోపాటు పలువురు కోచ్‌లు, పిఈటిలు పాల్గొన్నారు.

# పుట్టపర్తి వ్యవసాయ మార్కెట్ అభివృద్ధికి సహకరించండి..

మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి, చైర్మన్ పూల శివప్రసాద్

**కొత్తచెరువు ఆగస్టు 11 ప్రభాతవార్త.**



ఏపీ డైరెక్టర్ ఆఫ్ మార్కెటింగ్ శ్రీనివాస్ కి వినతిస్తున్న మాజీ మంత్రి పల్లె చైర్మన్.

పుట్టపర్తి నియోజకవర్గం వ్యవసాయ మార్కెట్ యొక్క అభివృద్ధి పనులలో భాగంగా మాజీ మంత్రివర్యులు పల్లె రఘునాథ్ రెడ్డి మార్కెట్ యార్డ్ చైర్మన్ పూల శివప్రసాద్ ఆంధ్రప్రదేశ్ డైరెక్టర్ ఆఫ్ మార్కెటింగ్ శ్రీనివాస్ ని గుంటూరు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి కొత్తచెరువు వ్యవసాయ మార్కెట్లో అభివృద్ధి పనులైన రైతులకు షాపింగ్ కాంప్లెక్స్ గదులు మరియు రోడ్డు మరియు నీటి సౌకర్యాలు నిమిత్తం అభివృద్ధి పనులకు అనుమతులు వీలైనంత త్వరగా మంజూరు చేయాలని వినతి పత్రం ద్వారా కోరారు . అదేవిధంగా 202627 ఆర్థిక సంవత్సర బడ్జెట్ లో భాగంగా మార్కెట్ కి కేటాయించిన నిధులు పెంచవలసిందిగా కోరారు. ఆయన స్పందించి కచ్చితంగా వాటికి సంబంధించిన నిధులు మంజూరు చేస్తామని హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు.

# మండలంలో పర్యటించిన శాస్త్రవేత్తల బృందం



**బెలుగుప్ప ఆగస్టు 11 ప్రభాతవార్త**

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లాలోని పంటల స్థితిగతులను క్షేత్ర స్థాయిలో పరిశీలించడానికి ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సర్ డాక్టర్ సత్యనారాయణ, డైరెక్టర్ ఆఫ్ రీసర్చ్ డాక్టర్ సుమతి, డిస్ ఆఫ్ స్టూడెంట్ డాక్టర్ సంపత్ కుమార్, అసోసియేటీ డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్ డాక్టర్ జయలక్ష్మి, జిల్లా శాస్త్రవేత్తలు డాక్టర్ విజయ్, డాక్టర్ శంకర్ బాబు, డాక్టర్ నారాయణస్వామి, డాక్టర్ నటరాజ, డాక్టర్ భాస్కరరావు, డాక్టర్ నరసింహులు, కె.వి.కె కళ్యాణదుర్గం కోఆర్డినేటర్ డాక్టర్ జిల్లా వ్యవసాయ అధికారి సాలురెడ్డి , కళ్యాణదుర్గం పిడిఏ ఎల్లప్ప తదితరులు అంకంపల్లి దుద్దకుంట గ్రామంలోని పంట పొలాలను పరిశీలించారు. రైతులతో మాట్లాడుతూ ప్రస్తుతం ఎల్ నీనో ప్రభావం ద్వారా పంట దిగుబడులు తగ్గుతాయని కావున రైతులు సాగు చేయాల్సిన పంటలను స్వల్పకాలిక రకాలపంటలు ఎన్నుకొని సాగు చేయాలని సూచించారు. రైతులతో కలిసి ప్రస్తుతం సాగు చేసిన పంటలను పరిశీలిస్తూ ఉన్న పంటను కాపాడుకోవడానికి 19.19.19 ఎకరానికి ఒక కేజీ చొప్పున లేదా యూరియా ఎకరానికి నాలుగు కేజీలు చొప్పున లేదా పొటాషియం నైట్రేట్ ఎకరానికి ఒక కేజీ చొప్పున నీటిలో కలిపి పిచికారి చేయాలని సూచించారు.



ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి పృథ్వి సాగర్, టెక్నికల్ ఏవో రాకేష్ నాయక్, కెవికె శాస్త్రవేత్తలు బాలాజీ నాయక్, యుగంధర్, మల్లికార్జున, గ్రామ వ్యవసాయ సిబ్బంది మత్స్య కన్య ,అంకంపల్లి తగ్గుపర్తి గ్రామ రైతులు పాల్గొన్నారు.

# కేంద్ర రైల్వే సహాయ మంత్రి సోమన్న ను కలిసి ఎంపీ బి. కె.పార్థసారథి..

నూతన రైలు సర్వీసులు స్టాపింగుల కు ఎంపీ బి కె వినతి..



కేంద్ర రైల్వేసహాయ మంత్రి సోమన్న కు వినతి పత్రం అందజేస్తున్న ఎంపీ బి కె పార్థసారథి

**పెనుకొండ ఆగస్టు 11 ప్రభాతవార్త**

కేంద్ర రైల్వే సహాయ మంత్రి సోమన్నను మంగళవారం ఢిల్లీలోని రైల్వే భవన్ లో హిందూపురం పార్లమెంట్ సభ్యులు బికె పార్థసారధి కలిసి హిందూపురం పార్లమెంటు పరిధిలోని రైల్వే సమస్యలపై పరిష్కరించాలని వినతి పత్రం అందజేసినట్లు ఆయన ఓ ప్రకటనలో తెలిపారు. అందులో ముఖ్యంగా 1)కుర్లా ఎక్స్ ప్రెస్ పెనుకొండ రైల్వే స్టేషన్ లో స్టాపింగ్ 2)బసవ ఎక్స్ ప్రెస్ పెనుకొండ రైల్వే స్టేషన్ లో రెగ్యులర్ స్టాపింగ్ దీనివల్ల నార్త్ కర్ణాటక కు ఇక్కడ నుండి ట్రావెల్ చేసే వాళ్లకు అనుకూలంగా ఉంటుందని తెలిపారు. 3.కొండవీడు ఎక్స్ ప్రెస్ ఇప్పుడు వారంలో 3రోజులు ఉన్న సర్వీసును డైలీ నడపాలని విజ్ఞప్తి చేశారు.ఇందుకు కేంద్ర మంత్రి సానుకూలంగా స్పందించారు.ఈ కార్యక్రమంలో అనంతపురం పార్లమెంటు సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ, రాయదుర్గం శాసనసభ్యులు కాలువ శ్రీనివాసులు, సంబంధిత కేంద్ర రైల్వే అధికారులు పాల్గొన్నారు.

# బాలికలు ఉన్నత లక్ష్యాలతో చదువుకుని సమాజంలో ముందంజలో నిలవాలి

శ్రీ సత్యసాయి జిల్లాలో బాలికే భవిష్యత్తు వినూత్న కార్యక్రమం ఘనంగా నిర్వహణ

**పుట్టపర్తి, ఆగస్టు 11 ప్రభాతవార్త**

బాలికల విద్యాభివృద్ధి, సాధికారతే ధ్యేయంగా శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ వారి దిశానిర్దేశంలో, మహిళా అభివృద్ధి మరియు శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పుట్టపర్తి సమీపంలోని మామిళ్లకుంట క్రాస్ వద్ద “బాలికే భవిష్యత్తు“ వినూత్న కార్యక్రమాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ ప్రేరణాత్మక కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి సుమారు 1400 మంది బాలికలు, ఉపాధ్యాయులు విశేషంగా హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర బీసీ సంక్షేమ మరియు చేనేతజౌళి శాఖ మాత్యులు శ్రీమతి సవిత , పుట్టపర్తి శాసనసభ్యురాలు శ్రీమతి పల్లె సింధూర రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. విశిష్ట అతిథులుగా జిల్లా కలెక్టర్ శ్యాంప్రసాద్ ,జిల్లా ఎస్పీసతీష్ కుమార్, మాజీ మంత్రివర్యులు పల్లె రఘునాథరెడ్డి గారు, పద్మశ్రీ మరియూ అర్జున అవార్డు గ్రహీత, ప్రముఖ అథ్లెట్ మాలతి గారు పాల్గొన్నారు.

**జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ :** బాలికలు ఎట్టిపరిస్థితుల్లోనూ చదువును మధ్యలోనే ఆపకుండా కనీసం డిగ్రీ పూర్తయ్యే వరకు ఉన్నత విద్యను అభ్యసించాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు.జిల్లాలో పదో తరగతి వరకు బాలికల ఉత్తీర్ణత శాతం ఎక్కువగా ఉన్నప్పటికీ, ఆ తర్వాత డ్రాపౌట్ శాతం పెరుగుతుండటం, బాల్యవివాహాలు, టీనేజ్ ప్రెగ్నెన్సీలు నమోదు కావడం ఆందోళనకరమన్నారు. ఇప్పటివరకు జిల్లాలో 156 బాల్యవివాహాలను ఐసీడీఎస్, స్వచ్ఛంద సంస్థల సహకారంతో అడ్డుకున్నట్లు వెల్లడించారు.ఈ కార్యక్రమంలో పిడి ఐసిడిఎస్ ప్రమీల ,డిఈఓ క్రిస్టప్ప ,నరసయ్య పిడి డిఆర్డిఏ,ఫైరోజా బేగం డిఎం హెచ్ఓ, డిస్టిక్ బీసీ వెల్ఫేర్ ఆఫీసర్ రాజేంద్ర కుమార్ రెడ్డి, డిసిపిఓ మహేష్ ఐసిడిఎస్ సిబ్బంది సిబ్బంది ఓఎస్సీ సిబ్బంది, చైల్డ్ లైన్ సిబ్బంది 1400 బాలికలు మరియు ఆ పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# తాడిపత్రి ప్రాంతంలో విస్తృతంగా పర్యటించిన జాయింట్ కలెక్టర్



రీ సర్వే పనులను పరిశీలిస్తున్న జాయింట్ కలెక్టర్ విష్ణుచరణ్

**తాడిపత్రిఅర్బన్, ఆగస్టు 11 ప్రభాతవార్త**

తాడిపత్రి ప్రాంతంలోని పలు గ్రామాల్లో జాయింట్ కలెక్టర్ సి.విష్ణుచరణ్ మంగళవారం విస్తృతంగా పర్యటించారు. ఇందులో భాగంగా పలు అభివృద్ధి పనులకు సంబంధించిన భూములను క్షేత్రస్థాయిలో ఆయన పరిశీలించారు. తాడిపత్రి మండలంలోని తలారిచెరువు, ఊరుచింతల గ్రామాల పరిధిలో “నెడ్ క్యాప్” ఆధ్వర్యంలో విండ్ మిల్స్ ఏర్పాటుకు సంబంధించి ప్రతిపాదించిన భూములను జెసి పరిశీలించారు. అనంతరం యర్రగుంటపల్లి పరిధిలో ఏర్పాటు చేయనున్న పెట్రోల్ బంక్ నిర్మాణం కోసం కేటాయించిన భూమిని జెసి పరిశీలించారు. అదేవిధంగా మండలంలోని అయ్యావారిపల్లి గ్రామ పరిధిలో రీసర్వేలో భాగంగా జరుగుతున్న “గ్రౌండ్ ట్రూథింగ్” పనులను పరిశీలించి, అధికారులకు జాయింట్ కలెక్టర్ పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ సోమశేఖర్, స్థానిక రెవెన్యూ అధికారులు, సర్వే శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

# ఇంటిగ్రేటెడ్ కోర్సులతో ఉన్నత భవిష్యత్తు

జెఎన్‌టియుఏ రిజిస్ట్రార్ దుర్గా ప్రసాద్

**అనంతపురం సిటీ, ఆగస్టు 8 ప్రభాతవార్త**

ఇంటిగ్రేటెడ్ కోర్సులతో విద్యార్థులకు ఉన్నత భవిష్యత్తు ఉంటుందని జెఎన్‌టియుఏ రిజిస్ట్రార్ దుర్గా ప్రసాద్ పేర్కొన్నారు. జెఎన్‌టియుఏ, జర్మనీ యూనివర్సిటీ సంయుక్తంగా నిర్వహిస్తున్న ఇంటిగ్రేటెడ్ కోర్సులలో అడ్మిషన్ అయిన ముగ్గురు విద్యార్థులకు అడ్మిషన్ పత్రాలను రిజిస్ట్రార్ దుర్గా ప్రసాద్ అడ్మిషన్ డైరెక్టర్ సురేష్‌బాబులు మంగళవారం అందజేశారు. ఈ సందర్భంగా రిజిస్ట్రార్ దుర్గా ప్రసాద్ మాట్లాడుతూ.. ఇంటిగ్రేటెడ్ కోర్సులలో భాగంగా ముగ్గురు విద్యార్థులు అడ్మిషన్లు పొందారని, కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్ విభాగంలో ఇద్దరు, ఎలక్ట్రికల్‌కమ్యునికేషన్ ఇంజినీరింగ్ విభాగంలో ఒక విద్యార్థి అడ్మిషన్ పొందారన్నారు. ఇంటిగ్రేటెడ్ కోర్సులలో భాగంగా బిటెక్ కోర్సులు, జెఎన్‌టియుఏలో 3 సంవత్సరాలు, జర్మనిలో ఒక ఏడాది విద్యను అభ్యసించి ఎమ్మెస్సీలో ఒక ఏడాది జర్మనీలోనే పూర్తి చేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు. ఈ కోర్సుల వల్ల విద్యార్థులకు విదేశాల్లో ఉద్యోగం సంపాదించేందుకు దోహదపడుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎఫ్ఎ అండ్ ఏఎం డైరెక్టర్ నాగ ప్రసాద్‌నాయుడు, సునీల్ తదితరులు పాల్గొన్నారు.



అడ్మిషన్లను అందిస్తున్న రిజిస్ట్రార్ దుర్గా ప్రసాద్

# అర్ధరాత్రి రోడ్లపై ఎస్పీ ఆకస్మిక తనిఖీలు

- శాంతిభద్రతల పరిరక్షణకు కఠిన చర్యలు - అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం
- రాత్రి వేళల్లో నిఘా పటిష్టం - శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు
- ధర్మవరం, కొత్తచెరువులో అర్ధరాత్రి ఆకస్మిక తనిఖీలు చేపట్టిన ఎస్పీ





ధర్మవరంలో అర్ధరాత్రి సంచరిస్తున్న ప్రజల వివరాలు తెలుసుకుంటున్న సత్యసాయి జిల్లా ఎస్పీ సతీశ్ కుమార్.

**ధర్మవరంటౌన్, ఆగస్టు 11 ప్రభాతవార్త**



శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని సత్యసాయి జిల్లా ఎస్పీ సతీశ్ కుమార్ హెచ్చరించారు. జిల్లాలో శాంతిభద్రతలను మరింత పటిష్టం చేయడంతో పాటు రాత్రి వేళల్లో నేరాలను నివారించే ఉద్దేశంతో సోమవారం అర్ధరాత్రి ధర్మవరం, కొత్తచెరువు ప్రాంతాల్లో ఎస్పీ ఆకస్మిక తనిఖీలు చేపట్టారు.ముందుగా పోలీస్ స్టేషన్లను సందర్శించిన ఎస్పీ విధుల్లో ఉన్న సిబ్బంది పనితీరు, నైట్ బీట్ (రాత్రి గస్తీ), పెట్రోలింగ్ (పోలీసు వాహనాల గస్తీ), వైర్‌లెస్ కమ్యూనికేషన్ (వైర్‌లెస్ సమాచార వ్యవస్థ), అత్యవసర పరిస్థితుల్లో పోలీసులు స్పందించే విధానాన్ని సమీక్షించారు. అనంతరం ధర్మవరం కాలేజీ సర్కిల్, ప్రధాన రహదారులు, బీట్ పాయింట్లు, ఇతర ముఖ్య ప్రాంతాల్లో స్వయంగా పర్యటించి పోలీసు గస్తీ, పెట్రోలింగ్ వాహనాల కదలికలను పరిశీలించారు. రాత్రి వేళల్లో సంచరిస్తున్న వ్యక్తులు, వాహనాల వివరాలను ఎస్పీ స్వయంగా తెలుసుకున్నారు. అనుమానాస్పద కదలికలపై పోలీసులు కొనసాగిస్తున్న నిఘాను క్షేత్రస్థాయిలో సమీక్షించారు. దొంగతనాలు, అక్రమ రవాణా, ఇతర అసాంఘిక కార్యకలాపాలను అరికట్టేందుకు రాత్రి సమయాల్లో పోలీసు సిబ్బంది మరింత అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. అత్యవసర కాల్స్ (ఫోన్ ద్వారా వచ్చే అత్యవసరసమాచారం), సంఘటనలపై వేగంగా స్పందించేలా సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఈ సందర్భంగా ఎస్పీ సతీశ్ కుమార్ మాట్లాడుతూ... నేరాలనివారణ, ప్రజల రక్షణ పోలీసుల ప్రధాన బాధ్యతలని అన్నారు. రాత్రి వేళల్లో అత్యవసర పరిస్థితులు మినహా అనవసరంగా బయట సంచరించకుండా ప్రజలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అనుమానాస్పద వ్యక్తులు, వాహనాలు కనిపించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.ఈ తనిఖీల్లో సీఐలు రెడ్డప్ప, జయనాయక్‌తో పాటు పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# అర్హత కలిగిన ఒక్క ఓటరు పేరుకూడ ఓటరు జాబితా నుంచి తొలగి పోకూడదు

- మాజీ మంత్రి డాక్టర్ సాకే శైలజనాథ్

**బుక్కరాయసముద్రం ఆగష్టు 11 ప్రభాతవార్త**



తహవీల్దార్ శ్రీధర్‌మూర్తితో మాట్లడుతున్న డాక్టర్ సాకే శైలజనాథ్

ఓటరు జాబితా సవరణలో భాగంగా అర్హులైన ఓటర్లపేర్లు తొలగించకుండా అధికారులుజాగ్రత్తలు తీసుకోవాలని మాజీ మంత్రి డాక్టర్ సాకేశైలజనాథ్ సంబందిత తహశీల్దార్‌ను కోరారు.మంగళవారం బుక్కరాయసముద్రం మండల తహశీల్దార్ శ్రీధర్‌మూర్తి ని కోరారు.ఈసందర్భంగా ఆయన మాట్లడుతూ 2002నాటిఓటరుకార్డులోని వివరాలకు ప్రస్తుతఓటరు కార్డులోనివివరాలకు తేడాలుఉన్న పలువురు ఓటర్లుకు బిఎల్‌ఓలు నోటీసులు జారీచేస్తున్నారని తహవీల్దార్లకు ఫిర్యాదు చేశారు.ఇప్పటికే తొలగించిన ఓటర్ల పేర్లను తిరిగి చేర్చేందుకు సంబందిత ఫారాలు అందజేసినా వాటిపై బిఎల్‌ఓలు సక్రమంగా స్పందించడం లేదని తహశీల్దార్ దృష్టికి తీసుకెళ్లారు.ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియలో అధికారులు పార్టీలకు అతీతంగా పారదర్శకంగా వ్యవహరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో వారితోపాటు వైసీపీ మండల అధ్యక్షులు గువ్వల శ్రీకాంత్‌రెడ్డి, జడ్పిటీసీ నీలం భాస్కర్,మాజీ సర్పంచు ఉట్టి కాటమయ్య,మంత్రి అంజి, వరికూటి కాటమయ్య,ఆది,నిమ్మల భాస్కర్,పాల్గొన్నారు.

# ఆర్టీఏ కార్యాలయాలు వెలవెల...!

**మొదటిపేజీ తరువాయి...** కంటే అదనంగా వసూలు చేసి అధికారులతో పనులు చేయిస్తుండేవారు. ఇలా ప్రభుత్వానికి చెడ్డపేరు వస్తుండడంతో 2016 తర్వాత రవాణాశాఖసేవలను ఒక్కొక్కటిగా ఆన్లైన్‌చేస్తూ వచ్చింది. అలా రానురాను 79సేవలను ఆన్‌లైన్ ద్వారానే అందుబాటులోకి తీసుకువచ్చింది. కొత్త వాహనం రిజిస్ట్రేషన్లను 2016 నుండి రవాణా శాఖ కార్యాలయాల ద్వారా కాకుండా డీలర్స్ కు అప్పగించారు. డీలర్లు రిజిస్ట్రేషన్ కి కావలసిన tax కట్టించుకుని వాహనాల ఫోటోలు అప్లోడ్ చేస్తే, రవాణా శాఖ అధికారులు ఫోటోలు చూసి అప్రూవల్ చేసేవారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం కొత్త వాహనాల రిజిస్ట్రేషన్ ను రవాణా అధికారుల అప్రూవల్ అవసరం లేకుండా నేరుగా ఆటో ఎప్రోవల్ అయ్యేలా నిర్ణయం తీసుకుంది. 2018కిముందు వాహనాల పరిమిట్లను,వాహనాలకు చెందిన క్వార్టర్లీ ట్యాక్సీ లను రవాణా శాఖ కార్యాలయంలో ఇచ్చేవారు. 2018 తర్వాత ఈ రెండుసేవలను ఆన్లైన్ చేశారు మరియు అప్పుడే రవాణా శాఖ అప్రూవల్ అవసరం లేకుండా ఆటో అప్రూవల్ చేశారు. అదేవిధంగా రవాణాశాఖ ఇచ్చే మరొక కీలకమైన సేవ వాహనాల ఫిట్నెస్ లను 2024 సెప్టెంబర్ 1 నుండి ప్రైవేటు ఏజెన్సీకి అప్పగించింది. ఇటీవల రాష్ట్ర ముఖ్యమంత్రి రవాణాశాఖసేవలను పరిశీలించి వాహనాల ఫైనాన్స్ క్లియరెన్స్, ఫైనాన్స్ ఎడిషన్ మరియు చిరునామా మార్పు సేవలను ఆటో అప్రూవల్ చేసేలా మార్పులు చేయాలని ఆదేశించారు. ప్రస్తుతం డ్రైవింగ్ లైసెన్స్, ఎల్‌ఎల్‌ఆర్, డెత్‌సేవలు మాత్రమే కార్యాలయంలో అందుతున్నాయి. గతంలో వాహన రిజిస్ట్రేషన్, డ్రైవింగ్ లైసెన్స్, పర్మిట్లు, ఇతర రవాణా సంబంధిత సేవలు కోసం కార్యాలయానికి రోజూ వందలాది మంది వాహనదారులు, ఏజెంట్లు, ఇతరులు వస్తున్నప్పుడు సందడిగా కనిపించేవి. కానీ రానురాను సేవలు ఆన్లైన్‌కావడంతో ప్రస్తుతం ఆర్టీఏకార్యాలయాలు ఖాళీగా దర్శనమిస్తున్నాయి. ప్రస్తుతం కార్యాలయంలో ప్రత్యక్షంగా నిర్వహిస్తున్న సేవల్లో ప్రధానంగా వాహన యజమాని మృతి చెందిన సందర్భంలో ఆయన పేరుపై ఉన్న వాహనాన్ని వారసుడు లేదా ఇతర అర్హత కలిగిన వ్యక్తి పేరుపైకి బదిలీ చేసే ప్రక్రియ, ఎల్ ఎల్ ఆర్, డ్రైవింగ్ లైసెన్స్ సేవలు మాత్రమే మిగిలినట్లు సమాచారం. వీటిలో కూడా ఎల్‌ఎల్‌ఆర్, డ్రైవింగ్ లైసెన్స్ మంజూరు చేసే ప్రక్రియను ప్రైవేట్ ఏజెన్సీలకు అప్పగించనున్నట్లు తెలిసింది. అందులో ఇప్పటికే ఒక డ్రైవింగ్ శిక్షణ కేంద్రం మంజూరు అయింది. మరో రెండు కూడా రానున్నట్లు అధికారుల ద్వారా అందిన సమాచారం. ఇక డెత్ సేవ మినహా మిగిలిన దాదాపు అన్ని సేవలు ఆన్‌లైన్‌లోనే అందుబాటులోకి రావడంతో కార్యాలయానికి వచ్చే వారి సంఖ్య బాగా తగ్గింది.

**సాంకేతికతతో సేవలు సులభం :** ఆన్‌లైన్ సేవల వల్ల వాహనదారులకు సమయం, ప్రయాణ ఖర్చులు ఆదా కావడంతోపాటు ఇంటి నుంచే అనేక సేవలు పొందే అవకాశం ఏర్పడింది. అయితే మరోవైపు ఒకప్పుడు వాహనదారులతో రద్దీగా ఉండే ఆర్టీఏ కార్యాలయాల రూపురేఖలు పూర్తిగా మారిపోయాయి. సిబ్బంది యథావిధిగా విధులు నిర్వహిస్తున్నప్పటికీ ప్రజల రాకపోకలు లేక కార్యాలయాలు బోసిపోయిన దృశ్యం కనిపిస్తోంది. ఆన్‌లైన్ సేవల విస్తరణతో ప్రజలకు సౌకర్యం పెరిగినా.. ఆర్టీఏ కార్యాలయాల్లో మాత్రం గతంలో కనిపించిన సందడి పూర్తిగా కనుమరుగైందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

**ఉద్యోగుల్లో మానసిక ఆందోళన :** ఉప రవాణా శాఖ జిల్లా కార్యాలయం పరిధిలో కళ్యాణదుర్గం ఆర్టీవో కార్యాలయం, తాడిపత్రి,రాయదుర్గంలో మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ కార్యాలయాలు ఉన్నాయి. జిల్లాలో ఒక డిటిసి, ఒక ఆర్టీవో, పదిమంది మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు, నలుగురు అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు, నలుగురు ఏవోలు, 8 మంది సీనియర్, జూనియర్ అసిస్టెంట్లు, ఇద్దరు సబార్డినేటర్లు మొత్తం 34 మంది ఉద్యోగులు పనిచేస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 700 నుండి 900 మంది ఉద్యోగులు పని చేస్తున్నారు. రవాణా శాఖ సేవలన్నీ క్రమంగా ఆన్‌లైన్ లోకి వెళ్లిపోతుండటం, ఫిట్నెస్, డ్రైవింగ్ లైసెన్స్, ఎల్ ఎల్ ఆర్ సేవలను ప్రైవేట్ ఏజెన్సీలకు అప్పగిస్తుండడంతో రవాణా శాఖ కార్యాలయాల్లో పనిచేస్తున్న ఉద్యోగుల్లో మానసిక ఆందోళన మొదలైంది. ప్రస్తుతం ఉన్న పనులు కూడా భవిష్యత్తులో పూర్తిగా ఆన్‌లైన్ పరిధిలోకి వెళితే తమ పరిస్థితి ఏమిటన్న ప్రశ్న ఉద్యోగులను వేధిస్తోంది. రవాణా శాఖ ఉద్యోగాల్లో కొనసాగిస్తారా? ఇతర శాఖల్లోకి కలుపుతారా? లేక సిబ్బంది సంఖ్యను తగ్గిస్తారా? అన్న సందేహాలు వారిలో నెలకొన్నాయి. సాంకేతికత అభివృద్ధి చెందుతున్న కొద్దీ ప్రభుత్వ శాఖల్లో సేవల నిర్వహణ విధానం మారుతున్న నేపథ్యంలో తమ ఉద్యోగ భద్రతపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని పలువురు ఉద్యోగులు కోరుతున్నారు. సేవలు తగ్గుతున్నప్పటికీ తమ అనుభవం, నైపుణ్యాలను ఉపయోగించుకునేలా భవిష్యత్ ప్రణాళిక రూపొందించాలని వారు అభిప్రాయపడుతున్నారు.

**డిజిటల్గ్ సేవలతో మారుతున్న ఆర్టీఏ రూపురేఖలు :** ప్రజలకు సేవలు సులభతరం చేయడమే లక్ష్యంగా ఆన్‌లైన్ విధానం విస్తరిస్తున్నా.. దాని ప్రభావం రవాణా శాఖ కార్యాలయాల పనితీరు, ఉద్యోగుల భవిష్యత్తుపైనా పడుతోంది. ఒకప్పుడు వాహనదారులతో సందడిగా కనిపించిన కార్యాలయాలు ఇప్పుడు ఖాళీగా కనిపిస్తుండటం డిజిటల్ సేవల విస్తరణకు నిదర్శనంగా మారింది. ప్రజలకు సౌకర్యం కల్పించే ఆన్‌లైన్ విధానాన్ని స్వాగతిస్తూనే.. సేవలు తగ్గిన నేపథ్యంలో రవాణా శాఖ ఉద్యోగులు భవిష్యత్తుపై ప్రభుత్వం స్పష్టమైన విధానాన్ని ప్రకటించాల్సిన అవసరం ఉందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.

**పారదర్శకత కోసమే ఆన్లైన్: ఉప రవాణా కమిషనర్ వీర్రాజు**

ప్రభుత్వము రవాణా శాఖలోని సేవలను వాహనదారులకు పారదర్శకంగా, సులభతరంగా అందించడానికే ఆన్లైన్ చేయడం జరిగింది. వాహనదారులు ఆన్లైన్ సేవలపై అవగాహన పెంచుకొని సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నాము.